18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 21 మార్చి 2025 | పేజీలు 16





బ్రహ్మరథం వద్ద పుణ్యాహవచనం, బలి హరణ, కుంభహారతి, అనంతరం స్వామి వారి ఆరాధన, అక్ష తారోహణం, యుర తారణం, పూజలు చేసి శ్రీదేవి, భూదేవి, సమేతంగా శ్రీవారిని రథంపై కూర్చోబెట్టారు. శ్రీవారి రథం పూజలు అనంతరం ఎనిమిది గంటలకు ప్రారంభం కాగా మధ్యాహ్నం 3.45 గంటలకు యథాస్థానానికి బ్రహ్మరథం చేరుకుంది. తిరువీధుల్లో భక్తులు స్వామివారి రథం పైకి దవనం, మిరియాలు చెల్లి.. కాయ కాపురం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బ్రహ్మరథం పై ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కూర్చు న్నారు. మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు వంశీకృష్ణలు రథం గమనాన్ని భక్తులకు వివరిస్తూ.. కదిరి లక్ష్మీ నరసింహస్వామి గోవింద నామస్మరణలు చేయించారు. భక్తులు గోవిందా.. గోవిందా అంటూ. స్వామి వారి రథాన్ని తిలకించారు. బుధవారం రాత్రి నుంచి రథోత్సవాన్ని తిలకించడానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో మిగతా 3లో

# నమో లక్ష్మీనరసింహా

## గోవిందా.. గోవిందా...

**నామస్మరణతో మార్మోగిన కదిరి పట్టణం**

**లక్షలాది గా తరలివచ్చిన భక్తులు**



కదిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శ్రీవారి బ్రహ్మ రథోత్సవం ( తేరు) అత్యంత వైభవంగా కొనసాగింది. తిరువీధుల శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి నామస్మరణ.. గోవిందా.. గోవిందా.. మార్మోగింది. పక్షం రోజులుగా జరుగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలలో బ్రహ్మ రథోత్సవం మిక్కిలి పవిత్రమైనది. కార్యక్రమానికి భక్తులు లక్షలాదిగా హాజరై బ్రహ్మ రథోత్సవంలో ఉన్న శ్రీవారు, అమ్మవారులను దర్శించు కున్నారు. గురువారం ఉదయం 7 గంటల నుండి 7.45 గంటల వరకు ఆలయ ప్రధాన అర్చకులు ఏవి నరసింహాచార్యులు, ఏవి పార్థసారథి ఆచార్యులు రథా రోహణం గావించారు.

శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు విడుదల చేయండి

**డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు**

**శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి వినతి**



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవ ర్గంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గురువారం అమరావతిలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో కరువు మండలాలకు వేసవి కాలం దృష్ట్యా నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. శింగనమల నియోజకవర్గ పరిధి మొత్తం గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయని, రూరల్ అభివృద్ధి కోసం ఎక్కువగా నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే వినతి చేశారు. జల్ జీవన్ మిషన్ కింద గతంలో నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించాలని కోరారు. సమస్యల పై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కోరారు.

## కూడేరుకే ఎయిర్ పోర్ట్...

**కూడేరు, బ్రాహ్మణపల్లి, సజ్జల కాలవ పొలాల్లో 1200 ఎకరాలు భూసేకరణ**

**ఇప్పటికే పూర్తయిన ఏరియల్ సర్వే...**

**ఇక అధికారిక ప్రకటనే తరువాయి**

**అనంత ఉద్యాన పంటలకు మరింత మంచి రోజులు**

**నెరవేరనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అనంత ఫ్రూట్ బౌల్ సంకల్పం...**

**విశేష కృషి చేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత...**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి అనంతపురం జిల్లాకు కార్గో ఎయిర్పోర్ట్ ప్రకటించిన విషయం విధితమే. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి పరిటాల సునీత చేసిన మంత్రాంగంతో జిల్లా కేంద్రం సరిహద్దులో కూడేరు మండలం రాప్తాడు నియోజకవర్గం లోని కొంత భాగాన్ని కలుపుతూ ఎయిర్పోర్ట్ నిర్మాణానికి రంగం సిద్ధమైంది. సుమారు 1200 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఏరియల్ సర్వే పూర్తయింది. సర్వే నంబర్ల వారీగా కేటాయించారు. జిల్లా కలెక్టర్ ఈ మేరకు భూ సేకరణ చేయాలని, జిల్లా జాయింట్ కలెక్టర్, డి.ఆర్.ఓ లను ఆదేశించడంతో ఈ మేరకు చక చక ఉత్తర్వులు వెలువడుతున్నాయి. ఎయిర్పోర్ట్ నిర్మాణానికి కావాల్సిన స్థలంలో 70 శాతం మేర కూడేరు రెవెన్యూ పొలంలో జరుగుతోంది. 20 శాతం బ్రాహ్మణపల్లి రెవెన్యూ పొలంలో జరుగుతోంది. 10 శాతం అనగా 100 నుంచి 120 ఎకరాలు రాప్తాడు నియోజకవర్గం లోని సజ్జల కాలవ పొలంలో మార్కింగ్ వేశారు. ఇక అధికారిక ప్రకటనే తరువాయి. జరగాల్సిన వ్యవహారం యావత్తు గుట్టు చప్పుడు కాకుండా జరిగిపోతోంది. మిగతా 4లో



## ఎమ్మెల్యే చొరవతో ఆలయానికి మహర్దశ

**బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**

తాడిపత్రి మేజర్ న్యూస్: ఎమ్మెల్యే చొరవతో బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయానికి మహర్దశ పట్టనుందని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు. స్థానిక బుగ్గ రామలింగేశ్వర దేవాలయం ని గురువారం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శివాలయంలో స్వామి వారి కళ్యాణం నిర్వహించే కళ్యాణ మండపం పునః నిర్మాణ పనులనుపర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగతా 2లో

జీడిపల్లి–అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు కాలువ, సోమరవాండ్లపల్లి

## ప్రాజెక్ట్ పనులు త్వరలోనే పూర్తి..

### అసెంబ్లీలో మంత్రి నిమ్మల రామానాయుడు హామీ

**ప్రాజెక్టు ఆగిపోయిన విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించిన పరిటాల సునీత**

**రైతులకు 14.50కోట్ల భూసేకరణ పరిహారం ఇవ్వాలన్న ఎమ్మెల్యే సునీత**

**త్వరలోనే నిధులు మంజూరు చేస్తామన్న మంత్రి నిమ్మల రామానాయుడు**



చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్ : నియోజకవర్గానికి జీవనాడిగా ఉన్న జీడిపల్లి–అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు కాలువను, సోమరవాండ్లపల్లి ప్రాజెక్ట్ ను త్వరలోనే పూర్తి చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ ప్రాజెక్టు విషయాన్ని రాప్తాడు ఎమ్మెల్యే ప్రస్తావించారు. రైతులకు సంబంధించిన పరిహారంతో పాటు ప్రాజెక్టు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారన్నది చెప్పాలని సునీత విజ్ఞప్తి చేశారు. తాగునీరు, సాగునీటి అవసరాల కోసం అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ ను రాప్తాడు నియోజకవర్గంలో గత టీడీపీ ప్రభుత్వంలో ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో జి.ఓ.నెంబర్ 59 ప్రకారం.. సుమారు 804 కోట్ల నిధులతో సోమరవాండ్లపల్లి, పుట్టకనుమ రిజర్వాయర్ల నిర్మాణంతో పాటు జీడిపల్లి–పేరూరు మధ్య 53 కిలోమీటర్లు కాలువ నిర్మాణం చేపట్టినట్టు వివరించారు. సుమారు 28 శాతం మేర పనులు జరిగాయని, కాలువ నిర్మాణంతో పాటు నాలుగు పంపు హౌస్‌లు, సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ పనులు చేశామన్నారు. అయితే 2019లో అధికారం లోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను పక్కనపెట్టి కొత్తగా 3ప్రాజెక్టులను నిర్మిస్తామని మిగతా 2లో

## ఓటరు జాబితా సవరణలపై దృష్టి సారించండి

### తహసీల్దార్లకు సూచించిన ఈఆర్డీఓ వెంకటేశ్వర్లు



రాయదుర్గం, మేజర్ న్యూస్: వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా నిరంతర ప్రక్రియగా జరుగుతున్న ఓటరు జాబితా సవరణల పై దృష్టి సారించాలని ఐదు మండలాల తహసీల్దార్లు, ఈడీటీ, ఎన్నికల సీనియర్ సహాయకులకు ఈఆర్ ఓ ( ఎలెక్టరోల్ రిజిస్ట్రేషన్ అధికారి) ఎన్. వెంకటేశ్వర్లు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఆయన వివిధ పార్టీల నాయకులు, తహసీల్దార్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులను ఓటరు జాబితాలో చేర్పించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులపై ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం, గుమ్మగట్ట తహసీల్దార్లు నాగరాజు, శ్రీనివాసులు, బొమ్మనహాళ్ డీటీ శ్యాంరాయ్ తో పాటు ఈడీటీ సుజాత, ఎన్నికల సీనియర్ సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, బీఎల్ ఓ లు పాల్గొన్నారు.

## పని ఒత్తిడి నుండి ఉపశమనం కల్పించండి

### ఎంపీడీఓకు విన్నవించిన పంచాయితీ కార్యదర్శులు

రాయదుర్గం, మేజర్ న్యూస్: ఉద్యోగంలో పని ఒత్తిడి అధికమై కుటుంబ సభ్యులతో కూడా సమయం వెచ్చించే అవకాశం లేకుండా పోయిందని, అధిక పనిభారంతో సతమతమవుతున్నామని, వెంటనే పనిఒత్తిడి నుండి ఉపశమనం కల్పించాలని రాయదుర్గం మండలంలోని వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు ఎంపీడీఓ కొండన్నకు గురువారం విన్నవించారు. ఈ మేరకు వారు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ నిర్దేశిత కార్యక్రమాలు అమలుపరిచే దిశగా సెలవు దినాలు, పండుగ దినాలు కాని వినియోగించుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 40 రకాల సేవలతో పాటు గ్రామ సభలు, పంచాయితీ రికార్డులు, వివిధ సర్టిఫికెట్ల జారీ, సిబ్బంది జీతాలు, రివ్యూ మీటింగులు, ప్రొఫార్మాలు, అనౌన్స్ మెంట్లు, బ్యానర్లు, వెబెక్స్ మీటింగులు, వివిధ ప్రభుత్వ పథకాల అమలు, సచివాలయ సిబ్బందితో సమన్వయం, అధికారుల తనిఖీలు, పాలక వర్గంతో సమన్వయం వంటి పని భారం పెరిగి మానసిక ఒత్తిడికి గురవుతున్నామని వారు వాపోయారు. మా ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఉపశమనం కలిగేలా సహకరించాలని ఎంపీడీఓను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో వెంకటరాముడు, శ్వేతపద్మిని, శ్రీదేవి, యల్లక్క, అశ్వర్థ రెడ్డి, అశోక్ తదితర పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

## జీడిపల్లి-అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు కాలువ, సోమరవాండ్లపల్లి ప్రాజెక్ట్ పనులు త్వరలోనే పూర్తి..

▸▸ మొదటి పేజీ తరువాయి

గొప్పలు చెప్పిందన్నారు. కానీ ఒక ఎకరా భూసేకరణ కూడా చేయకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. 53కిలోమీటర్ల కాలువతో పాటు 2జాలాశయాల నిర్మాణానికి ఒక వెయ్యి ఎకరాలకు పైగా భూసేకరణ అవసరం కాగా.. కేవలం 95 ఎకరాలకు 5 కోట్ల వరకు చెల్లించారన్నారు. ప్రస్తుతం 67 ఎకరాల భూసేకరణ చెల్లింపుల కొరకు 14.50 కోట్లు సీఎఫ్ఎంఎస్ ద్వారా బిల్లులు అప్లోడ్ చేశారన్నారు. ఈ నిధులు ఇవ్వడంతో పాటు ఇవాళ ఉన్న ధరలతో ఇంకా భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. వెంటనే ఈ పనులను ఎప్పటి లోగా ప్రారంభిస్తారో చెప్పాలని కోరారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా హంద్రీనీవా ప్రాజెక్టుకు నిధులు కేటాయించామన్నారు. ప్రస్తుతం మల్యాల నుంచి 2200క్యూసెక్కుల సామర్థ్యంతోనే కాలువ ఉందన్నారు. కానీ ఇప్పుడు 3850క్యూసెక్కులకు పెంచుతున్నట్టు చెప్పారు. అప్పుడు జీడిపల్లి జలాశయానికి ఎక్కువగా నీరు వస్తుందని.. ఈ నీటిని పేరూరు జలాశయం వరకు తరలిస్తామన్నారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. రైతులకు ఇవ్వాల్సిన 14.50కోట్ల పరిహారం కూడా త్వరలోనే అందుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా ఈ సమస్య తీసుకెళ్లామన్నారు. జీడిపల్లి-అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు డిస్ట్రిబ్యూటరీల ద్వారా అన్ని ప్రాంతాలకు నీరందించేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే చొరవతో ఆలయానికి మహర్దశ

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మూడు నెలలపాటు ఢిల్లీలో ఆర్గాలజిస్టులతో పట్టుదల పట్టి ఆలయానికి భారీగా నిధులు వెచ్చించి అనుమతులు తీసుకురావడం జరిగింది అన్నారు. గుంటూరుకు చెందిన 15 మందితో ఆలయ పునరుద్ధరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. పురాతన ఆలయాలను పోగొట్టుకుంటే మీ జీవితం వ్యర్థమని ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రతి దేవాలయాన్ని పరిరక్షించే బాధ్యత తీసుకుంటామన్నారు.అనంతరం ఆయన శివపార్వతులను దర్శించుకున్నారు.

# సైబర్ నేరగాళ్లు... జరభద్రం గురూ..

- ఓటిపి ఎస్ఎంఎస్ లు అడిగితే చెప్పొద్దు
- స్కిమ్మర్ల తో డూప్లికేట్ ఏటిఎం కార్డులు
- ప్రభుత్వ పథకాల అమలు పేరుతో సైబర్ నేరాలు
- క్వాంటం ఏఐ పేరిటా మోసాలు
- డ్రగ్స్ కేసులో పిల్లలు అరెస్టయ్యారంటూ భయభ్రాంతులు
- కట్టడిలో చేతులెత్తేస్తున్న యంత్రాంగం

ధర్మవరం మేజర్ న్యూస్: సాంకేతిక విప్లవంలో పట్టణాలు సిటీలే కాదు మారుమూల గ్రామాలు సైతం ప్రజలు సైతం చైతన్యవంతులయ్యారు. స్మార్ట్ ఫోన్లతో టెక్నాలజీ వినియోగం బాగా పెరిగింది. ఇంటర్నెట్ వినియోగించని యువత ఈ దేశంలో లేరంటే అతిశయోక్తి కాదు. పెరిగిన ఇంటర్నెట్ వాడకం ప్రజలకు సమాచార సేకరణకు ఆర్థిక లావాదేవీలకు మరింత సులువుగా మారింది. సాంకేతిక ఇంటర్నెట్ పెరిగిన అంతే స్థాయిలో కొత్తరకం నేరాలు అంతర్జాతీయ మాయాజాలం మరింత పెరిగాయి. నేటి తరం ప్రజలకు సైబర్ నేరగాళ్లు సవాలుగా మారారు. ప్రపంచంలో ఇంటర్నెట్ వినియోగిస్తున్న దేశాల జాబితాలో భారతదేశం రెండవ స్థానంలో నిలిచింది. కొత్తరకం సైబర్ నేరాలు పోలీసులకు సవాల్ విసురుతున్నారు. సైబర్ నేరగాళ్లు మిమ్ములను మాయ మాటలతో ముగ్గులో దింపుతున్నారు.. జరభద్రం.. అంటూ పలువురు సైబర్ నిపుణులు తరచూ హెచ్చరించే పరిస్థితి నేడు దేశవ్యాప్తంగా నెలకొంది.

**సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడేదెందరో..** సమాచార సేకరణ కోసం ఇంటర్నెట్ ను వినియోగిస్తున్నాము. దీనిలో ప్రతి వెబ్సైటుకు ప్రత్యామ్నాయంగా డూప్లికేట్ వెబ్సైట్లు సైబర్ నేరగాళ్లు రూపొందిస్తున్నారు. కస్టమర్ కేర్ సెంటర్లు మ్యాట్రిమోనీ డాట్ కామ్, సోషల్ మీడియా సెలబ్రిటీలు, ఉద్యోగాలు వ్యాపారులకు లక్షల్లో ఆదాయంఉంటుంది. వీరితోపాటు ప్రభుత్వ పథకాల పేరుతో ఓటీపీ అడుగుతున్న సైబర్ నేరగాళ్లు ఇంటి వద్ద ఉండే లక్షల సంపాదించడం ఎలా అంటూ రకరకాల యాప్‌లు రూపొందించి వాటి ద్వారా అవసరమైన వాటికి వారి వారి రూపాలలో ఆశలు కల్పించి ప్రజల ఆశలను అవసరాలను క్యాష్ చేసుకోవడమే వృత్తిగా సైబర్ నేరగాళ్లు ప్రవర్తిస్తున్నారు. మన దేశంలో ప్రభుత్వం సర్వే ప్రకారం ప్రతి నిమిషానికి 170 మంది మోసగాళ్ల చేతిలో మోసాలకు గురవుతున్నారు. వీరిలో ఎక్కువ శాతం మంది మోసపోయామని చెప్పటానికి చిన్నతనంగా భావించి కేసులు పెట్టడానికి ముందుకు రాని పరిస్థితి కూడా లేకపోలేదు. మోసపోయే వారి జాబితాలో చదువులేని వారేకాదు ఉన్నత చదువులు చదివి వివిధ రంగాలలో నిష్ణాతులు సైతం ఇందులో ఉండడం విశేషం. నేరగాల్లను శిక్షించడానికి వారు చేసిన నేరాన్ని అరికట్టడానికి ప్రభుత్వ యంత్రాంగాలు కొత్త కొత్త పద్ధతులు అవలంబిస్తున్న నేరగాళ్లు అంతకుమించి కొత్త టెక్నాలజీని ఉపయోగిస్తూ పోలీసులకే సవాలుగా నిలుస్తున్నారు. దేశంలోని ఢిల్లీ మధ్యప్రదేశ్ బీహార్ తో పాటు ఇతర దేశాలైన నైజీరియా బ్యాంకాక్ చైనా ఆస్ట్రేలియా అమెరికా ఇలాంటి దేశాలలో బ్యాంకు అకౌంట్ లను ఇక్కడి నుంచే మనీ ట్రాన్స్ఫర్ చేస్తూ మాయాజాలం సృష్టిస్తున్నారు.



**స్కిమ్మర్లతో ఏటీఎం కార్డు..** ఏటీఎం సెంటర్లలో స్కిమ్మర్లను అమర్చి దాని ద్వారా మీ కార్డు వివరాలు పాస్వర్డ్ తో కొత్త కార్డు తయారు చేసి డబ్బులు డ్రా చేస్తున్నారు. ముఖ్యంగా యువతను డేటింగ్ యాప్ ల గురించి మహిళలతో మాట్లాడించి వారి వద్ద నుండి డబ్బులు గుంజుతున్నారు. డ్రగ్స్ కేసులో మీ పిల్లలు పట్టు పడ్డారు తీవ్రమైన కేసులు నమోదయ్యాయి మేము చెప్పినట్లు అకౌంట్ నగదు జమ చేయాలి లేదంటే మీ పిల్లలు దగ్గర అంటూ హెచ్చరిస్తూ సైబర్ నేరగాళ్లు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తు ఎక్కడ నాశనం అవుతుందో అన్న భయంతో సైబర్ నేరగాళ్లు ఉచ్చులో పడక తప్పడం లేదు. కొందరు ఏకంగా గూగుల్ లాంటి కంపెనీలో స్పేస్ కొనుగోలు చేసి లోన్ యాప్ నకిలీ ఉద్యోగ అవకాశాలు యాప్ రూపొందించి అందిన కాటికి దోచుకుంటున్నారు. ఇటీవల బాపట్ల జిల్లాలో డ్వాక్రా రుణాలు తీసుకున్న కొందరు మహిళలను సైతం సైబర్ నేరగాళ్లు తమ ఉచ్చులో పడేలా చేసి వారి నుంచి దాదాపు 47 లక్షల రూపాయల దాకా దోచేశారు. రాష్ట్రంలోనే కాదు దేశవ్యా ప్తంగా ఇటువంటి సంఘటన లు తరచూ జరుగుతు న్న కట్టడి చేయడంలో పోలీసు యంత్రాంగం విఫలమవుతోందని చెప్పవచ్చు.

**ఉమ్మడి అనంత జిల్లాలో..** ఉమ్మడి అనంత జిల్లాలో ఎందరో సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి గిలగిలలాడే పరిస్థితి ఏర్పడుతోంది. ఏదో ఒక రూపంలో మైమర్చి వారి ముగ్గులోకి దింపి వాళ్ళు అనుకున్న కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు. మీరు ఉచ్చులో పడే వారిలో ప్రధానంగా మహిళలనే టార్గెట్ చేస్తూ మాయ మాటలతో వారి అకౌంట్ లో ఉన్న డబ్బులను సునాయసంగా నొక్కేస్తున్నారు. అలా నొక్కేసిన క్షణాల్లోనే వారి అకౌంట్లో నుంచి మరో అకౌంట్ లోకి ట్రాన్స్ఫర్ చేసి ఎక్కడ చిక్కకుండా నేరగాళ్లు తన అంత అయిన శైలిలో టెక్నాలజీని ఉపయోగించే పరిస్థితి ఏర్పడుతోంది. ధర్మవరం హిందూపురం, తాడిపత్రి పెనుగొండ, అనంతపురం, ఉరవకొండ ప్రాంతాలలో పలువురు సైబర్ నేరగాల్ల ఉచ్చులో పడి సర్వం పోగొట్టుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అదేగా ఇటీవల ధర్మవరం చెందిన ఇద్దరు వ్యక్తులు సైబర్ ఉచ్చులో పడి రూ.10 లక్షలు పైగా పోగొట్టుకున్నారు.

**ప్రత్యేక ఫోర్స్ ఏర్పాటు చేయాలి..** నేరం జరిగిన కొద్ది గంటల్లోనే డబ్బులు చేతులు మారుతున్నాయి. నేరం చేసేవాళ్లు నేరం జరిగిన ప్రదేశానికి సుదూర ప్రాంతాల నుండి నేరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఒకే విధి విధానాలు పాటించేలా ఒక ప్రత్యేక పోలీసులు ఏర్పాటు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. సత్యసాయి జిల్లాలో నేరం జరిగితే దాని మూలాలు మధ్యప్రదేశ్, బీహార్, నైజీరియా లోను ఉంటున్నాయి. అక్కడికి వెళ్లి పరిశోధన చేసి నిజమైన నేరస్తులను పట్టుకొని రికవరీ చేయాలంటే స్థానికంగా ఉండే పోలీస్ యంత్రాంగానికి వ్యయ ప్రయాసాలతో కూడుకున్న పనే. వీటిని పూర్తిస్థాయిలో అరికట్టాలంటే ప్రభుత్వాలు ప్రత్యేకత వీటికి ఫుల్ స్టాప్ పడే పరిస్థితి లేదు. దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగాపనిచేసి ఒక ప్రత్యేక ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని నిపుణులు కోరుతున్నారు.

## కదిలిన ప్రభుత్వ యంత్రాంగం

### మూతపడిన సాంఘీక సంక్షేమ వసతి గృహంను పరిశీలించిన తహశీల్దార్



శెట్టూరు, మేజర్ న్యూస్ : గత రెండు రోజుల క్రితం మూతపడ్డ సాంఘీక సంక్షేమ వసతి గృహం ముందు ఎస్సి ఎస్టీ మాల్టింగ్ కమిటీ సభ్యులు విద్యార్థి సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వ ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మండల పరిధిలోని ములకలేడు (పెరుగు పాళ్యం)లో గత15సంవత్సరాల క్రితం మూతపడ్డ సాంఘీక సంక్షేమ వసతి గృహన్నీ పునఃప్రారంభించాలని ఈ వసతిగృహం మూత పడటం వల్ల ఎంతో మంది నిరుపేద దళిత విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే హాస్టల్లో చదివిన విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారు. కావున భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని హాస్టల్ ను పునఃప్రారంభించాలన్నారు. ఈ విషయం వివిధ పత్రికల్లో ప్రచురితమైంది. అయితే గురువారం స్థానిక తహశీల్దార్ ఈశ్వరయ్య శెట్టి ఈ విషయం పై స్పందించి ఆ వసతిగృహం నుపరిశీలించి వాస్తవాలను తెలుసుకొన్నారు. ఈ సందర్బంగా పూర్తీ వివరాలు సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు ముందుకెళ్తామన్నారు. ఇందుకు ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ మాల్టింగ్ కమిటీ సభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు అక్కులప్ప మాదిగ, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరు స్వామి, కల్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షులు లక్ష్మణ మూర్తిలు హర్షం వ్యక్తం చేశారు.

### ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ తగలకుండా

## తగు జాగ్రత్తలు తీసుకోవాలి



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలం సిద్ధారాచర్ల గ్రామపంచాయతీలోని దుర్గం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న ప్రదేశంలో కూలీలతో సర్పంచ్ సాకే రామాంజనేయులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బండ్లపల్లి పప్పూరు ప్రాథమిక వైద్యశాల వైద్యులు హాజీరా, సూపర్ వైజర్ శ్రీ రాములు హాజరై కూలీలకు అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వడదెబ్బపై తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు.వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని ఉదయం 10 గంటలకు పని ముగించుకొని ఇంటికి పోవాలని తెలిపారు. ప్రతి రోజు 4 నుంచి 5 లీటర్ల మంచి నీళ్లు తాగాలని తెలిపారు.ఎండలో ఎక్కువగా తిరగకూడదని తిరిగితే డీ హైడ్రేషన్ కు గురై వడదెబ్బ బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. పండ్ల రసాలను పలుచటి మజ్జిగను ఎక్కువ తాగాలని వైద్యుల సూచనలను తప్పక పాటించి జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని తెలియజేశారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లను , మజ్జిగను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ శివకుమార్, అమృతాంజలి, ఫీల్డ్ అసిస్టెంట్ కిష్టప్ప,నాగేష్ ,మారుతీ, నాగభూషణ, మక్కి లక్ష్మన్న, అగ్రహారం పెద్దన్న,పక్కీరప్ప తదితరులు పాల్గొన్నారు.





# నమో లక్ష్మీ నరసింహా..

▸▸ మొదటి పేజీ తరువాయి

కదిరి వీదులు నిండిపో యాయి. మిద్దెలు, మేడలు, గోపురాలు, చెట్లపై నుంచి స్వామి వారి బ్రహ్మ రథోత్సవాన్ని తిలకించారు. తేరు పైకి దవనం, మిరియాలు, పూలు భక్తిని చాటుకున్నారు. స్వామివారి తేరును లాగ డానికి భక్తులు, యువత ఉత్సా హంగా ముందుకు వచ్చారు. తిరువీధుల్లో శ్రీవారి రథం సులభంగా కదిలేందుకు గంగిరెడ్డిపల్లె, గజ్జల రెడ్డిపల్లి,మూర్తి పల్లి, కుటాగుల్ల గ్రామాలకు చెందిన స్వామి వారి కాపులు చింత తెడ్లు ను వేస్తూ సహకరించారు. శివాలయం వద్ద వేద పండితులు రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారి వ్రతంపై ఉన్న దవనం మిరియాలు పూలు తీసుకుంటే మంచి జరుగుతుందని భక్తులు ఎగబడ్డారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా శ్రీవారి భక్తులు యువత రథాన్ని గోవింద నామ స్మరణ చేస్తూ ముందుకు లాగారు. రథం లాగే భక్తుల పై మిద్దెలపై నుండి చల్లని నీరు చల్లి, వాటర్ ప్యాకెట్లు అందిస్తూ ఎండవేడిమి నుండి ఉపశమనం కలిగించారు. బ్రహ్మ రథోత్సవం తిలకించడానికి రాష్ట్రంతో పాటు కర్ణాటక తెలంగాణ తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఉదయం బ్రహ్మరథం పూజా కార్యక్రమాలు అప్పటి నుంచి తిరిగి బ్రహ్మ రథం యథాస్థితికి చేరుకునే వరకు తేరు ముందు భాగంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కూర్చొని బ్రహ్మరథం సాఫీగా ముందుకు సాగడానికి భక్తులకు సూచనలు ఇచ్చారు. ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం బ్రహ్మ రథోత్సవం ఆలస్యంగా యథా స్థానానికి చేరుకోవడం జరిగింది. చౌక్ లో గంటపాటు బ్రహ్మరథం ఆగిపోవడం, రథానికి అమర్చిన మోకు తెగిపోవడం, గొల్ల దాని మండపం వద్ద మరోసారి బ్రహ్మరథం మొండికేయడం కారణాల చేత ఆలస్యమైనట్లు భక్తులు తెలిపారు. అలాగే హిందూపురం క్రాస్ లోనూ అరగంట పాటు తేరు ఆగిపోవడం జరిగింది.

### శ్రీవారి రథోత్సవాన్ని ప్రారంభించిన ప్రముఖులు

శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మ రథోత్సవం (తేరు) గురువారం అత్యంత వైభవంగా సాగింది. పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, సతీమణి కందికుంట యశోదాదేవి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, యువ నాయకులు వంశీకృష్ణ, ఆలయ ఉప కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో ఎన్ ఎస్.వి శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, కదిరి డి.ఎస్.పి శివన్నారాయణ స్వామి, సీఐ డి వి నారాయణరెడ్డి, నిరంజన్ రెడ్డి తో పాటు పట్టణానికి చెందిన పలువురు రాజకీయ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు పాల్గొని రథం మోకులు లాగి. ప్రారంభించారు.

## పోటెత్తిన భక్తజనం

### బ్రహ్మ రథోత్సవంలో ఉన్న శ్రీవారి దర్శనానికి తరలివచ్చిన భక్తులు

ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మ రథోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. బ్రహ్మ రథోత్సవానికి లక్షలాదిమంది భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఇక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా బ్రహ్మరథం తిరిగి యధా స్థానానికి చేరుకుంది. మధ్యాహ్నం 3: 45 గంటలకు బ్రహ్మరథం కుదుటకు చేరుకోగా.. బ్రహ్మ రథోత్సవంలో ఆసీనులైన శ్రీదేవి, భూదేవి, సమేత స్వామి వారిని దర్శించుకోవడానికి భారీ క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. రాత్రి 12 గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనాన్ని అధికారులు కల్పించారు. పట్టణ ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో సిఐలు ,ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది రథం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా సూచనలు, సలహాల ఇస్తూ బందో బస్తు చర్యలు నిర్వహించారు. కాగా తేరులో ఉన్న స్వామి వారిని దర్శించుకో వడానికి మహిళా భక్తాదులు సైతం పోటెత్తారు.

## ఉద్దుల పంటకు నిప్పు... లక్షల్లో ఆస్తి నష్టం



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని శ్రీపురం గ్రామంలో గురువారం ఉద్దుల పంటకు నిప్పంటుకొని వాముపూర్తి కాలిపోవడంతో భారీగా ఆస్థినష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. గ్రామానికి చెందిన శివ అనే రైతు తన ఐదు ఎకారల్లో ఉద్దుల పంటను సాగు చేసి పంటను విక్రయాలు చేసేందుకు తమ పోలంలోనే వాముగా వేశామన్నారు. కాగా గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో పంట పూర్తిగా కాలి బూడిద అయ్యిందన్నారు. సూమారు రూ.3లక్షలు మేర నష్టపోయినట్లు రైతు పేర్కొన్నారు. ఈ సంఘటన పై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఆధికారులు పరిశీలించి నష్టపోయిన తమకు ప్రభుత్వంచే సహాయం అందేలా చర్యలు తీసుకొవాలన్నారు.

## బెంగళూరు సైన్స్ ఎగ్జిబిషన్‌కు బెలుగుప్ప మండల విద్యార్థినులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నులు 6మంది, కోనంపల్లి ప్రాథమిక పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థి నులు మొత్తం 8మంది విద్యార్థినులు బెంగళూరు కు సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొనడానికి వెళ్లడం జరుగుతుందని ఎంఈఓ మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ తెలిపారు. వారి పేర్లు బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి కె అర్చన, కె ఐశ్వర్య, టీ నికిత, వై అనుశ్రీ, మేఘన బాయి, ఉషశ్రీ, ఆరు మంది విద్యార్థులు పాల్గొనగా, ప్రాథమిక పాఠశాల కోనంపల్లి నుండి సి మన్యశ్రీ, టి. ప్రణీత పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యా యులు మరియు మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు అభినందించడం జరిగినది. ఈ విద్యార్థులు బెంగళూరు నందు మోక్షగుండం విశ్వేశ్వరయ్య మ్యూజియం చూడడానికి వెళ్తున్నారని తెలిపారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ బి.. పడాయి బి




అనంతపురం, మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా రామగిరి మండలం ఒంటిమిది జెడ్పీ హైస్కూల్లో ఐసిడిఎస్ సూపర్వై జర్ల గంగాభవాని, రామగిరి సెక్టార్, అరుణ పేరూరు సెక్టార్లు సమావేశం నిర్వహించారు. పోషణ్ బి, పడాయి బి శిక్షణలో భాగంగా పొలం అంశాల గురించి వివరించారు. ఆరు సంవత్సరాల లోపల పిల్లల మేదో అభివృద్ధి 85 శాతం ఉంటుంది కాబట్టి పిల్లల ఎదుగుదలకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ గురించి వివరించారు.

## ఐదుగురు మట్కా నిర్వాహకులు అరెస్ట్

### - 1 లక్ష 70 వేలు నగదు, మట్కా చీటీలు స్వాధీనం



తాడిపత్రి మేజర్ న్యూస్: పట్టణంలో మట్కాను శాశ్వతంగా నిర్మూలించడమే లక్ష్యంగా ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి సిద్ధమయ్యారు. తాడిపత్రి పట్టణంలో మట్కా నిర్వాహకులపై పట్టణ పోలీసులు గురువారం మెరుపు దాడులు నిర్వహించారు. ఏఎస్పి పర్యవేక్షణలో పట్టణ సీఐ సాయి ప్రసాద్, ఎస్సై గౌస్ బాషా తన సిబ్బంది తో కలిసి పట్టణంలో పలుచోట్ల మట్కా నిర్వహణ స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా 5 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి నగదు1 లక్ష70 వేలు రూపాయలు, 20మట్కా చీటీలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ సాయి ప్రసాద్ తెలిపారు. ముకుంద కాజా,ఏ లప్ప కాజా అనే వ్యక్తి పరారీ ఉన్నట్లు ఆయన తెలిపారు.మట్కా నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## తూతూ మంత్రంగా మురికి కాలువలు శుభ్రం

### మురికి కాలువలో పేపర్లు తొలగించారు... మట్టి అలాగే ఉంచారు

### ఇలా మురికి కాలువలు శుభ్రం చేయడం మేము ఎప్పుడూ చూడలేదంటున్న ప్రజలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల కేంద్రం వన్నయా జిన్నా దగ్గర మురికి కాలువలు శుభ్రం చేయండని మేజర్ న్యూస్ లో గురువారం ప్రచురించారు. దీనికి అరకొరగా స్పందించిన పంచాయతీ అధికారులు మురికి కాలువలోని అడుగు పైన మట్టి కూరుకుపోయి ఉన్న తొలగించకుండా గాలికి వచ్చిన కవర్లు పేపర్ మాత్రమే తొలగించి చేతులు దులుపుకున్నారు. ఇలాగా మురికి కాలువలను శుభ్రం చేయడం మీ ఏన్నడూ చూడలేదని ఆ కాలనీవాసులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. గత కొద్ది నెలలుగా ఈ కాలువగుండ ఇలాగే ఉండడంతో గురువారం పంచాయతీ సిబ్బంది శుభ్రం చేయడంతో ఇన్ని రోజులకు ఈ మురికి కాలువ శుభ్రం చేస్తున్నారని ప్రజలు సంబరపడ్డారు. పేపర్లు కవులు తొలగించి మట్టిని తొలగించకుండా అలాగే ఉంచడంతో ఇదెక్కడి మురికి కాలువ శుభ్రం చేయడం అని ప్రజలు చర్చించుకుంటున్నారు. మురికి కాలువలో నిలువ ఉన్న మట్టిని తొలగించి మురికి నీరు సజావుగా పోయేందుకు చర్యలు తీసుకోవాలని ఆ కాలనీ ప్రజలు పంచాయతీ అధికారులను కోరుతున్నారు.

## హాజీవలి దర్గా ఉత్సవాలు ప్రారంభం

### - భారీగా పోలీసులు బందోబస్తు

తాడిపత్రి మేజర్ న్యూస్: కుల మతాలకు అతీతంగా నిర్వహించే హాజీవులి దర్గా ఉత్సవాలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. తాడిపత్రి మండల పరిధిలోని తలారి చెరువు గ్రామానికి దగ్గరలో ఉన్న హాజీవలి స్వామి వార్లను దర్శించుకోవడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి మొక్కుబడి తీర్చుకోవడానికి భారీగా కాలినడకన వెళ్తున్నారు. భక్తులకు స్వామివారి దర్శనానికి సానుకూలమైన ఏర్పాట్లను జెసి ఫ్యామిలీ ఏర్పాటు చేశారు. హాజీవలి దర్గా మొత్తం రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలో భక్తులను కనువిందు చేస్తుంది. ఈ ఉర్సు ఉత్సవాల్లో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్పిరోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో రూరల్ సిఐ శివగంగాధర్ రెడ్డి పర్యవేక్షణలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అంగన్వాడి కార్యకర్తలకు నవచేతన, ఆధార్ శీలా కార్యక్రమాలపై శిక్షణ తరగతులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఉరవకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు క్రింద బెలుగుప్ప మండలము నందు సిడిపిఓ బీఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ తరగతులు ప్రభుత్వము ఆదేశాల మేరకు నవచేతన ఆధార్ శీలా పోషణబీ పడాయిబి శిక్షణ తరగతులు బెలుగుప్ప మండలంలో 61మంది అంగన్వాడి కార్యకర్తలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ట్రైనింగ్ నిర్వహిస్తామన్నారు. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయసు చిన్నారుల అభివృద్ధిని నిర్ధారించడానికి నూతన విద్యా విధానం ద్వారా చిన్నారులకు ఆటపాటలతో విద్య నేర్పే విధానం పైన మరియు శ్యామ్, మ్యామ్ పిల్లల గ్రోత్ పైన సూక్ష్మ పోషక లోపాలు, పోషణ ట్రాకర్, ఫీడింగ్ పద్ధతుల గురించి మానసిక ఆరోగ్య స్థితిగతులపై మెరుగుపరచుటపై శిక్షణ ఇవ్వడం జరుగుచున్నది. ఈ శిక్షణలో ఎంఈఓ మల్లారెడ్డి, సూపర్వైజర్లు అరుణమ్మ, సురేఖ, పాల్గొన్నారు.

## 9వ వార్డ్ కౌన్సిలర్ దుర్గా మంజులకు అభినందనలు వెల్లువ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ దుర్గా మంజుల మహిళా శిరోమణి అవార్డును జిల్లా ఎస్పీ రత్న చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా పట్టణంలోని 9వ వార్డులో మున్సిపల్ మెప్మా, రాజరాజేశ్వరి పట్టణ సమైక్య, డాక్టర్ మహిళా సంఘాల ఆధ్వర్యంలో దుర్గా మంజులకు దుషాలువ పూలమాలతో ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



• టీడీపీ ముఖ్య ప్రజా ప్రతినిధి వైకాపా రెడ్డికి గ్రీన్ సిగ్నల్

• వసీమ్‌ను ఆస్థానం నుండి కదిలించేలా ప్రయత్నాలు

• ఎవరికి వారే పైపాలకులు స్థానిక సభ్యుల వద్ద పైరవీలు

• మద్దతు కూడబెట్టేందుకు కార్పొరేటర్ల ఇల్లు చుట్టూ ప్రదక్షిణాలు

• అనంత కు ఏది ప్లస్.. ఏది మైనస్?

**అనంతపురం నగరపాలక సంస్థలో పాలకవర్గం పగ్గాలు చేపట్టి నేటికీ నాలుగేళ్లు పూర్తి అవుతోంది. ఇక మిగిలింది ఒక యేడాదే. అక్కడే అసలు కథ మొదలైంది. ఆర్థికంగా బలంగా ఉన్న ఓ రెడ్డి. ఆర్థికంగా , రాజకీయంగా బలంగా ఉన్న మరో రెడ్డి. ఈ ఇద్దరే కాకుండా మాజీ ముఖ్య ప్రజా ప్రతినిధి ఇంటి చుట్టూ నిత్య ప్రదర్శనలు చేసే మరో రెడ్డి. ఇలా వేరసి మొత్తం ముగ్గురు రెడ్లు అనంతపురం నగరపాలక మేయర్ పీఠంపై కన్నేసినట్లు వినికిడి. ఇప్పటికీ ఈ ముగ్గురు రెడ్లలో ఓ రెడ్డి తెదేపా ముఖ్య ప్రజా ప్రతినిధి ఆశీస్సులతో ఐదు మంది కార్పొరేటర్‌లను కూడా తన వశం చేసుకున్నట్లు సమాచారం. వీరే కాక అతని అభిమానులు, అస్మదీయులైన మరో 25 మంది వరకు మద్దతు కూడబెట్టిన ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. అయితే ఈ విషయాలన్నీ ఏ రోజుకు ఆ రోజు వైకాపా జిల్లా ముఖ్య నేత, మాజీ ప్రజా ప్రతినిధి వేగులాల ద్వారా సమాచారం తెలుసుకుంటున్నాడనీ తెలిసింది. తనకు మేయర్ సీటుకు మద్దతు తెలుపుతున్నట్లుగా ఆ సభ్యుల సంతకాలతో విజయవాడ పెద్దలను ఒప్పించుకునేందుకు ఆ దిశగా ప్రయాణం ఆ రెడ్డి చేస్తున్నట్లు సమాచారం**

# మేయర్ పీఠంపై రెడ్ల కన్ను!

అనంతపురం, మేజర్ న్యూస్

### అనంతకు ఏది ప్లస్ ఏది మైనస్?

అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ వసీమ్ అనంతకు నమ్మిన బంటు. కాదు కాదు ఆయన తన సొంత కుమారుడిగా భావిస్తాడు. మేయర్ గా వసీమ్ ఆస్థానంలో ఉన్న ఆ నాలుగేళ్లు అనంత మెచ్చిన అభివృద్ధి సాధ్యమైందని ఆ పార్టీ శ్రేణులు వారి అభిమానుల ఆలోచన. ఆస్థానంలో మేయర్‌గా వసీమ్ ఉన్నంతకాలం అనంత అభివృద్ధికి మచ్చ లేకుండా ఏ రోజుకు ఆ రోజు ప్రతిపక్షాలపై కౌంటర్ ఇస్తున్నాడు. అంతేకాకా కొన్ని కౌన్సిల్ సమావేశాల్లోను స్వపక్షంలోనే విపక్షంగా మారిన సభ్యులను సైతం అన్నా అన్నా అంటూ సద్దుమణిగించాడు అన్న వాదన లేకపోలేదు. అదే నగరపాలక వర్గంలోని ఆ పాలకవర్గంపై అసంతృప్తి వర్గాలు లేకపోలేదు. ఆ సంతృప్తి పదవికాంక్షతో ఎలాగైనా మేయర్ అనిపించుకోవాలన్న ఆశ కూడా ఆ కొందరిలో లేకపోలేదు. అయితే ఇప్పటివరకు ఈ నాలుగేళ్లలో అభివృద్ధితో పాటు అవినీతి కూడా జరిగిందని అదే పాలకవర్గంలోని కొందరు సభ్యులు సైతం నిట్టూర్పులు గావించారు. ఎవరైతే ఆరోపించారు, ఎవరైతే అధికార పార్టీ ముఖ్య ప్రజా ప్రతినిధి ఆశీస్సులు తీసుకుంటున్నారో అలాంటి వారు మేయర్ స్థానంను అధిరోహిస్తే అనంత కు అవినీతి జరిగిందని వస్తున్న ఆరోపణల ఉచ్చు మరింత బిగుసుకొనే అవకాశం లేకపోలేదని మరికొందరు అదే పాలకవర్గంలోని సభ్యులు అంటున్నారు. ఏది ఏమైనా అది అనంతకే ఎవరు ప్లస్ ఎవరు మైనస్ అన్నది బాగా తెలుసు అని మరికొందరు సభ్యులు భావిస్తున్నారు.

### చాలు చాలు చూసాములే కూర్చో కూర్చో....

9 నెలలు ఏం చేశావు... బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యేను మాటలతో ఢీ కొట్టి.... అది పులి కాదు పిల్లి అనుకున్న వారికి చివరి బడ్జెట్ సమావేశంలో తెలిసే ఉంటుంది అది అవసరానికి గర్జించే అడవిలోని సింహం అన్నట్లుగా ప్రస్తుతం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ను సైతం చాలు చాలు చూసాములే కూర్చో కూర్చో 9 నెలలు ఏం చేశావు, మాటంటే అవినీతి అవినీతి అంటున్నావ్ ఎవరిది అవినీతి మేము చేసిందంతా అభివృద్ధి అంటూ అర్బన్ ఎమ్మెల్యే వైపు చేయి చూపించి మరి గట్టిగానే మాట్లాడాడు అందరూ చూస్తుండగానే బడ్జెట్ సమావేశంలో మేయర్ వసీమ్. ఇదే ప్రస్తుతం ఆయన్ను మరో ఏడాది ఆస్థానం పదిలం చేస్తున్నట్లు గా ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా స్పష్టంగా కనిపిస్తోంది. ఏది ఏమైనా ప్రస్తుతం అనంత నగరంలో మేయర్ స్థానంలో మార్పు జరుగుతోందన్న చర్చ దుమారం రేగుతుంది. అయితే అనంత ఆశీస్సులు లేనిదే ఆస్థానంలో పాగా వేయడం అంత ఈజీ కాదు అన్న వాదన లేకపోలేదు. ఏ విధంగా తీసుకున్న నగరంలోని మొత్తం 50 స్థానాల్లో కేవలం ఒక రెడ్డి మాత్రమే టిడిపి వారికి చెందిన ఐదు మంది సభ్యులను తన పరం చేసుకున్నాడని తెలిసింది, వీరే కాక మరో 25 మంది వరకు తమతో కలిసి వస్తారనే ఆలోచనలో ఉన్నాడు. అయితే కలిసి వచ్చేవారు అందరూ కూడా వైకాపా సభ్యులే , వీరంతా కూడా ఆ పార్టీ అధినేతను కాదని, పార్టీ ఆదేశాలను దిక్కరించి వచ్చే పరిస్థితి కనుచూపు మేరలో కూడా కనబడడం లేదన్నది సమాచారం. ఏదేమైనా మేయర్ పీఠంపై రెడ్ల కన్ను ఏ దిశగా విజయం సాధిస్తుందో అన్నది మాత్రం వేచి చూడాల్సి ఉంది.



## అరటి మొక్కలకు నీడ కోసం రైతు అగచాట్లు

**• ఎండ వేడిమి నుంచి కాపాడుకోవడానికి ఈతాకు పట్టలతో చెట్టుకు సంరక్షణ • ఎకరాకు రూ.10వేలు ఖర్చు • ఖర్చు ఎంతైనా పంటను కాపాడుకుంటాం : రైతు రామ్మోహన్ చౌదరి**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎండాకాలం మొదలైంది, ఎండలు మండుతున్నాయి. ఈ ఎండ వేడిమి నుంచి అరటి (పిలకలు) మొక్కలను కాపాడుకోవడానికి రైతులు నాన అవస్థలు పడుతున్నారు. అరటి మొక్కలను ఎండ నుంచి ఎలా కాపాడుకోవాలి అని ఆలోచనలు చేసిన ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి ఆరు ఎకరాలలో అరటి పంట సాగు చేశారు. ఒక్క అరటి మొక్క బెంగళూరు నుండి 21 రూపాయలతో కొనుగోలు చేసి నాటడం జరిగింది, ఎకరాకు 1.50 లక్ష రూపాయలు పెట్టుబడి వస్తుందని, ఎండ నుంచి ఎలాగైనా అరటి మొక్కను కాపాడుకుంటే అరటి పంట బాగా వస్తుందని ఉద్దేశంతో కర్ణాటక రాష్ట్రం పావగడ నుంచి ఈత కొమ్మల తెచ్చి అరటి మొక్కను కాపాడుకోవడానికి మొక్క చుట్టూ ఈత పట్టలను నాటి నీడ కల్పిస్తూ సస్య రక్షణ చర్యలు చేపడుతున్నారు. ఈత కొమ్మలు ఖర్చు, నాటడానికి కూలీలతో సహా ఎకరానికి రూ.10,000లు ఖర్చు అవుతుంది అయినా వెనకడుగు వేయకుండా మొక్కను కాపాడుకొని అరటి దిగబడి తెస్తామని రైతు రామ్మోహన్ తెలిపారు.





## అంధ విద్యార్థినులకు సాంకేతిక చేయూత..

**మీనాక్షమ్మ ఆశ్రమ విద్యార్థినులకు కంప్యూటర్లు లాప్టాప్‌లు అందజేసిన హుండాయి మోబీస్ ఇండియా మాడ్యూల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ**

**దాతలు, అతిథులను సన్మానించిన ఆశ్రమ నిర్వాహకులు రవికాంత్ రమణ**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** హుండాయి మోబీస్ ఇండియా మాడ్యూల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు తమ ఔదార్యాన్ని చాటుకుంటూ అంధ విద్యార్థులకు సాంకేతిక చేయూతనందించారు. గురువారం అనంతపురం నగరంలోని మీనాక్షమ్మ ఇంక్లూజివ్ డెవలప్మెంట్ సెంటర్ సంస్థ లో ఉండి విద్యనభ్యసిస్తున్న 42 మంది విద్యార్థులకు 10 కంప్యూటర్లు, 25 ల్యాప్టాప్‌లు, 35 హెడ్సెట్‌లు, ఒక ప్రింటర్ 4 బ్రెయిలీ టైపు మిషన్లు అందించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఇవి ఎంతగానో దోహదపడనున్నాయి. శ్రీ చైతన్య, మాస్టర్స్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న వీరిలో 25 మంది పూర్తి అంద విద్యార్థినీలు కూడా సకలాంగులతో సమానంగా కార్పొరేట్ కళాశాలలో అధ్యాపకులు చెప్పింది విని బ్రెయిలీలో రాసుకొని విద్యాభ్యాసం కొనసాగిస్తుండడం విశేషం. వీరికి మోబిస్ కంపెనీ వారు కంప్యూటర్లు ల్యాప్టాప్ లు అందించడం వల్ల అందుల విద్యాభ్యాసం మరింత సులభతరం కానుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేనేజింగ్ డైరెక్టర్ యాంగ్ దేవక్, హెచ్ ఆర్ జి ఏ కోఆర్డినేటర్ హు మిన్ హెూ, హెచ్ ఆర్ జి ఏహెచ్ వైడిపిఎన్ శ్రీనివాస్, సి ఎస్ ఆర్ ఇంజనీర్ కంపెనీ లాయర్ అసిస్టెంట్ మేనేజర్ సింధుజ, ఏఎస్పి రమణమూర్తి, రవికాంత్ రమణ, గ్రీన్ ఆర్మీ అనిల్, ఆడిటర్ హరిచంద్ర, శివశంకర్ నాయుడు, న్యాయవాదులు ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ నాగార్జున రెడ్డి, విఐఈడబ్ల్యూ అధినేత వెంకటనారాయణ హాజరయ్యారు. వీరిని నిర్వాహకులు రవికాంత్ రమణ ఘనంగా సన్మానించారు.

## కూడేరుకే ఎయిర్ పోర్ట్..

▸▸ మొదటి పేజీ తరువాయి

జిల్లా కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలోనే ఎయిర్పోర్ట్ ఏర్పాటు కావడం శుభ పరిణామమే.

### ఉద్యాన పంటలకు మరింత మంచి రోజులు..

అంతర్జాతీయ ఖ్యాతి ని గడించిన అనంతపురం ఉద్యాన పంటలకు మరింత మంచి రోజులు రానున్నాయి. ఇటీవలే నిర్వహించిన హార్టికల్చర్ కాంక్లేవ్ లో దాదాపు 12 కు పైగా జాతీయ అంతర్జాతీయ సంస్థలతో ఎంఓయు కుదిరింది. కార్గో ఎయిర్పోర్ట్ రావడం వల్ల పండ్ల రకాల ఎగుమతులు మరింత సులభతరం కానున్నాయి. ఫలితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురంను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దాలన్న సంకల్పాన్ని కార్గో ఎయిర్పోర్ట్ తీరుస్తుందనడంలో సందేహం లేదు.

## 2003 ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అవలంబించండి : ఎమ్మెల్యే



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : 2003 లో నోటిఫికేషన్ ద్వారా 2024 లో ఉద్యోగా లుపొందిన ఉద్యోగులందరికీ పాత పెన్సన్ వర్తింపు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడ అమరావతి లో గురువారం జరిగిన శాసనసభ సమావేశాల సందర్భంగా జీరో అవర్ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ విషయాన్ని ప్రస్తావించారు. 2003 నోటిఫికేషన్ ద్వారా అర్హత పొంది 2004 లో ప్రభుత్వ నియామకం పొందిన డీఎస్సి ఉపాధ్యాయుల తోపాటు పోలీస్ కానిస్టేబుల్స్ ,ఇతర ప్రభుత్వ ఉద్యోగులు గ్రూప్ 2 ద్వారా పొందిన మొత్తం 11వేల మంది ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపు చేయాలని కోరారు. అప్పట్లో ప్రభుత్వాలు మారడం వల్ల వీరికి అన్యాయం జరిగిందని గత వైసిపి ప్రభుత్వం ఉద్యోగులను పూర్తిగా విస్మరించిందన్నారు. మన కూటమి ప్రభుత్వంలో వీరందరికీ న్యాయం చేస్తే ఎల్లకాలం మన ముఖ్యమంత్రిని ప్రభుత్వాన్ని తప్పకుండా గుర్తుపెట్టుకుంటారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో 2003 నోటిఫికేషన్ ద్వారా 2004లో ప్రభుత్వ నియామకాలు పొందిన 11 వేల ఉద్యోగులందరికీ పాత పెన్షన్ స్కీము వర్తింపజేయాలని ఈ సందర్భంగా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే కోరారు.

## రేషన్ పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

### – రేషన్ డీలర్ల సమావేశంలో తహసీల్దార్, సీఎస్డీటీ



రాయదుర్గం, మేజర్ న్యూస్: పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదనే సదుద్దేశంతో చౌకధాన్యపు డిపోల ద్వారా సబ్సిడీ ధరతో నిత్యావసర వస్తువులు అందించి పేద ప్రజల కడుపు నింపాలనే తలంపుతో ప్రభుత్వం చేపట్టిన ప్రజా పంపణీ వ్యవస్థలో అక్రమాలకు తావు లేదని, అలా కాకుండా రేషన్ పంపిణీలో అవక తవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని తహసీల్దార్ నాగరాజు, సీఎస్ డీటీ సుదర్శనాచారులు స్టోర్ డీలర్లను హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమావేశ భవనంలో గురువారం పట్టణ, మండల పరిధిలోని రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రేషన్ పంపిణీపై వస్తున్న ఆరోపణల గురించి స్టోర్ డీలర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఈకేవైసీ జాబితాతో పాటు వీఆర్ఓ , డీలర్లు సమన్వయంతో రేషన్ కార్డులో పెండింగ్ ఉన్నవారితో ఈకేవైసీ పూర్తి చేయాలని సూచించారు. ఈనెల 31వ తేదీ లోగా ఈకేవైసీ చేయించుకోకపోతే ఆ యూనిట్లకు బియ్యం రావని తెలిపారు.

## గోవిందరాయునిపేట గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీఓ

### – నేటి దినపత్రిక సూర్య న్యూస్ కు స్పందన

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలోని గోవిందరాయుపేట గ్రామాన్ని ఎంపీడీఓ భాస్కర్ తనిఖీ చేశారు. గత కొద్ది రోజులు క్రితం నేటి దినపత్రిక సూర్య మేజర్



న్యూస్ లో వచ్చిన వార్తక స్పందించిన ఆయన గ్రామ సమస్యల పరిష్కారం కోసం గోవిందరాయునిపేట గ్రామాన్ని తనిఖీ చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ శింగనమల సమీపంలోని గోవిందరాయునిపేట గ్రామంలోని సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఇప్పటికే తాగునీటి సమస్యను పరిష్కరించామని, అలాగే తాగునీటి ట్యాంకును శుభ్రం చేయించామని తెలియజేశారు. డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించామని, చెత్తను తీసివేయించామని తెలియజేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న నేటి దినపత్రిక సూర్యకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకురావడం గొప్ప విషయమని తెలియజేశారు.

## చేతి వృత్తి కళాకారునికి రాష్ట్రపతి నుండి ఆహ్వానం – చిప్పల చంద్రశేఖర్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని శాంతినగర్ లో వికలాంగుడైన చిప్పల చంద్రశేఖర్ చేతివృత్తి కళాకారుడుగా ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. తన వృత్తికి ఆర్డిటి సంస్థ అనంతపురం జిల్లాలోని బుక్కరాయ సముద్రంలో ఓ ఉద్యోగమును కూడా కల్పించింది. ఈ ఉద్యోగం ద్వారా తన కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇతని ప్రతిభను గుర్తించిన న్యూఢిల్లీలోని ప్రెసిడెంట్ రాష్ట్రపతి భవన్ గుర్తించింది. దీంతో వారి యొక్క ప్రదర్శనను రాష్ట్రపతి గవర్నర్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి ధర్మవరం వాసి చిప్పల చంద్రశేఖర్ హాజరవుతున్నారు. దివ్యాంగుడైన చిప్పల చంద్రశేఖర్ గత కొన్ని సంవత్సరాలుగా బుక్కరాయ సముద్రంలోని ఆర్డిటి సంస్థలో గల వికలాంగులకు తన చేతి వృత్తి శిక్షణను ఇస్తున్నారు. భారతదేశంలో 12 మందికి ఈ అవకాశం రాగా, ఇందులో ఆంధ్రప్రదేశ్ తరపున శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరానికి రావడం గర్వించదగ్గ విషయమని చంద్రశేఖర్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు.

# పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి..

### – కలెక్టర్ టిఎస్ చేతన్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డి ఐ ఈ పి సి ) సమావేశం నిర్వహించారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రీయల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనతో ఎక్కువమందికి ఉపాధి అవకాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాల నుకున్న వారికి ఆర్థిక ప్రొత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ లు ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు



పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు.ప్రధానమంత్రి విశ్వకర్మ, పిఎంఈజీపి పథకం కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక మండలాల వారిగా నివేదికల సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను నిర్ణీత సమయంలోపు పరిష్కరించాలని తెలిపారు. విద్యుత్ ఖర్చు సబ్సిడీని సంవత్సరానికి రెండుసార్లు క్లెయిమ్ చేయాలని,మొదటి ఆరు నెలల అనగా ఏప్రిల్– సెప్టెంబర్ మరియు రెండవది అక్టోబర్– మార్చి నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని, డిపిఓ సమంత, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగప్రసాద్, ఎల్ డి ఎం రమణ కుమార్ లు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా డ్రోన్ల వినియోగం విస్తృతం చేయండి : ఎస్పీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రోజువారీ విధుల్లో భాగంగా ఎన్ఫోర్స్మెంట్ వర్క్, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ట్రాఫిక్ నిర్వహణ, బందోబస్తు, సమస్యాత్మక గ్రామాల్లో నిఘా కొనసాగించండి అని జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా డ్రోన్ల వినియోగం విస్తృతం చేయాలని లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ లి ఆదేశాలు జారీ చేశారు. డ్రోన్ టెక్నాలజీని విరివిగా వాడుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. రోజువారీ పోలీసు విధుల్లో భాగంగా... ఎన్ఫోర్స్మెంట్ వర్క్, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ట్రాఫిక్ మేనేజ్మెంట్, బందోబస్తు, సమస్యాత్మక గ్రామాల్లో నిఘా కొనసాగించాలన్నారు. ఏదేని ఎన్ఫోర్స్మెంట్ చేసేటప్పుడు ఓపెన్ డ్రింకింగ్, గాంబ్లింగ్ లేదా అసాంఘిక కార్యకలాపాలు గుర్తించినప్పుడు తప్పకుండా వీడియో తీయాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్‌లి : వాహనాల తనిఖీలలో డ్రోన్లతో నిఘా ఉంచాలి. రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలు, ఓపెన్ డ్రింకింగ్ , తదితర ఎన్ఫోర్స్మెంట్ వర్క్ కోసం బాగా వినియోగించాలి. మైనర్లు వాహనాలు నడిపినా, వాహన చోదకులు హెల్మెట్ ధరించకపోయినా, ఓవర్ లోడ్ తో వెళ్తున్నా ముందే పసిగట్టి పారదర్శకంగా చర్యలు తీసుకునే వీలుంది. అంతేకాకుండా...లారీలు, లగేజ్ వాహనాలు, భారీ వాహనాలలో ఏమి తరలిస్తున్నారో పసిగట్టాలి. వాహనాలపైకి ఎక్కి నిశితంగా తనిఖీలు చేయకుండానే కింద నుండే డ్రోన్లు ఫ్లై చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి. రహదారిపై ఒక ప్రదేశంలో నిలబడి డ్రోన్లు ఎగురవేయడం వల్ల ఆ రహదారికి అటు వైపు ఇటు వైపు కిలోమీటర్ల పరిధిల్లో ఏ వాహనాలు



వచ్చి వెళ్తున్నాయో రహదారిపై పరిశీలిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాల కట్టడిలి : పేకాట, మట్కా, క్రికెట్ బెట్టింగ్, తదితర అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్ట కోసం డ్రోన్లు ఎగురవేయాలి. ముఖ్యంగా శివారు ప్రదేశాలు, కాలనీలు, నిర్మానుష్య ప్రాంతాలలో నిఘా వేయాలన్నారు. ట్రాఫిక్ నిర్వహణలి : జిల్లా కేంద్రంతో పాటు అన్ని మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాలలో ఉదయం నుండీ రాత్రి వరకు ట్రాఫిక్ సరళిని పర్యవేక్షించాలి. ఏ ఏ సమయాలలో వాహనాల రద్దీ అధికంగా ఉంటుందో పసిగట్టి సంబంధిత పోలీసు అధికారుల దృష్టికి తీసికెళితే తగు బందోబస్తు ఏర్పాటు చేసుకునే వీలుంటుంది. ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించడానికి మరియు ప్రమాద దర్యాప్తులలో సహాయం చేయడానికి డ్రోన్‌లను ఉపయోగించాలి అని తెలిపారు.

## ఘనంగా ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఆసుపత్రిలో కలిసి ఐడిఏ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జిల్లా ప్రభుత్వ జిల్లా అధ్యక్షుడు, దంత సర్జన్ డాక్టర్ భూపాలం, విజయ్ బాబు మాట్లాడుతూ మంచి నోటి ఆరోగ్య అలవాట్లను పాటించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. క్రమం తప్పకుండా బ్రషింగ్, ఫ్లాసింగ్, దంత తనిఖీలు నోటి ఆరోగ్యానికి సంబంధించిన ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గించడంలో సహాయపడతాయి. ఏవైనా చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా చూసుకోవాలి, తద్వారా సమస్యను నివారించవచ్చని తెలిపారు. ఐడిఏ, డిహెచ్ దంత సర్జన్లు డాక్టర్ విజయ్ బాబు, డాక్టర్ బాబా ఫక్రుద్దీన్, డాక్టర్ అపర్ణ, డిఇఐసి, డిహెచ్ దంత ఆరోగ్య పరీక్షలు, నోటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఉచిత టూత్ పేస్ట్, టూత్ బ్రష్ పంపిణీ, అవసరమైన వారికి ఉచిత దంతాల తయారీ కోసం ముద్రలు తీసుకోబడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డా ప్రేమ్ కుమార్, డాక్టర్ లోకేష్, చైతన్య, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల డబ్బు తక్షణమే చెల్లించాలి



పామిడి. మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం సక్రమంగా నిర్వహించాలని మండల సిపిఎం పార్టీకి చెందిన సంఘం ఎంపీడీవో తేజోష్ణకు వినతి పత్రం అందజేశారు.అడిగిన వారందరికీ ఉగాది హామీ పనులు కల్పించాలి గత మూడు నెలలో చేసిన పనులకు 9 10 వారాలుగా పెండింగ్ పడ్డ వేతనాలు చెల్లించాలి పని ముట్లుఇవ్వాలి.ప్రతి జాబ్ కార్డు దారునికి 200 రోజులు పనులు కల్పించాలి ప్రతిరోజు 600 రూపాయలు కూలి ఇవ్వాలి. ఉపాధి పనులు దగ్గర కనీస సౌకర్యములు కల్పించాలని,కూలీలకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి. రెండు పూటలా పని విధానం రద్దు చేయాలి సోషల్ ఆడిట్ వీడికి తీసిన డబ్బులు రికవర్ చేయాలి.అవినీతికి అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించాలి.మాసర్వే సమగ్ర పరిశోధనలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని నిరాహార దీక్షలు ధర్నాలు ర్యాలీలు రాస్తారోకులు లాంటి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## అహోబిల లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వండి

**– ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి ఎంఎస్ రాజును కలిసిన గ్రామస్థులు**



చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్: చెన్నేకొత్తపల్లి మండలకేంద్రంలో ఉన్న పురాతన శ్రీ అహోబిల లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వాలని టీటీడీ బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మించాలని ఇటీవల గ్రామ పెద్దలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకున్నా. ఇందుకుగాను 1కోటి 25లక్షలతో అంచనాలు తయారుచేశారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కొంతవరకు నిధులను.. సుమారు 20నుంచి 30శాతం నిధులు సమకూర్చుకుంటామని..మిగిలనది దేవాదాయ శాఖ నిధుల నుంచి కానీ లేక తిరుమల తిరుపతి దేవస్థానం నిధుల నుంచి కానీ ఇవ్వాలని గ్రామస్థులు ఎమ్మెల్యే పరిటాల సునీతకు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె గ్రామస్థులతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా ఉన్న ఎంఎస్ రాజును కలిశారు. ఆలయ పునర్నిర్మాణం గురించి ఆయన వివరించారు. టీటీడీ ద్వారా నిధులు వచ్చేలా చూడాలని కోరారు. దీనిపై ఎంఎస్ రాజు కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, మాజీ ఎంపీపీ అంకె అమరేంద్ర, ఏపీ శ్రీనివాసులు, ఈడిగ భార్గవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నసనకోట ఎంజెపి గురుకుల పాఠశాలు తనిఖీ



రామగిరి మేజర్ న్యూస్: మండలంలోని నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను గురువారం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాసులు పదవ తరగతి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. కష్టపడి కాదు ఇష్టపడి చదివితే తప్పకుండా మంచి ఫలితాలను తీసుకువస్తారని విద్యార్థులకు సూచించారు. అలాగే పాఠశాలలోని మెనూను, భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ప్రిన్సిపాల్ అమీనా బేగం, ఉపాధ్యాయులతో విద్యార్థుల అభివృద్ధిని గూర్చి చర్చించారు.

## కేజీబీవీలో ప్రవేశాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి : ఎస్ఓ



రామగిరి, మేజర్ న్యూస్: మండలంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2025 -26 విద్యాసంవత్సరానికి 6, 11వ తరగతిలో ప్రవేశాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఓ సౌమ్య లతా తెలిపారు. గురువారం ఎస్ఓ సౌమ్య లత మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుంచి కేజీబీవీలో ప్రవేశాల కోసం బాలికల నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అదేవిధంగా 7 8 ,9 ,10, 12వ తరగతిలో మిగిలిన సీట్ల భర్తీ కోసం కూడా ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు ఈనెల 22వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు గడువు ఉంటుందని తెలిపారు అనాథలు బడి బయట పిల్లలు బడి మానేసిన వారు పేద ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం..

రామగిరి మేజర్ న్యూస్ : పోషణ భి పడాయి బి అవగాహన శిక్షణ కార్యక్రమాలు గురువారం మండలంలోని కుంటి మద్ది లో నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరి మేధో భివృద్ధి 85% ఉంటుంది కావున పిల్లలు ఎదుగుదలకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది అలాగే పిల్లల అభివృద్ధి గురించి అవగాహన కల్పించడం జరిగింది. అర్లీ చైల్డ్ కేర్ విద్య గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాభవాని పేరూరు సెక్టార్ సూపర్వైజర్ అరుణ, అంగన్వాడి కార్యకర్తలు టీచర్లు పాల్గొన్నారు.

## ఏపీ స్టేట్ ఇంఛారీ యాంటీ కరప్షన్ క్రైమ్ కంట్రోల్ సెల్‌గా షేక్ మొహమ్మద్ షాకీర్



యల్లనూరు,మేజర్ న్యూస్ : షేక్ మహమ్మద్ షాకీర్ ఏపీ స్టేట్ ఇంఛార్జ్ యాంటి కరప్షన్ క్రైమ్ కంట్రోల్ సెల్ గా ఏఐహెచ్ఆర్ పి కౌన్సిల్ జాతీయ చైర్మన్ సిరాజుద్దిన్ ఆదేశాల మేరకు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ మహమ్మద్ షాకీర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను దుర్వినియోగం చేయకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటానని, ఎక్కడా కూడా మానవ హక్కులకు భంగం కలగకుండా చూసే భాధ్యత తమ పైన ఉందని, తాను మానవ హక్కుల పరిరక్షణకై కృషి చేస్తానని తెలిపారు. పేదలకు రాజ్యాంగం పొందుపరిచిన హక్కుల గురించి అవగాహన సదస్సులు పెట్టి ప్రజల్లో మానవ హక్కుల గురించి అవగాహన వచ్చేలా కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం ఈ పదవి కల్పించిన జాతీయ చైర్మన్ షేక్ సిరాజుద్దిన్ కు షేక్ మహమ్మద్ షాకీర్ హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు.

# కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయములో ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణములోని మోటుమర్ల గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఆరవ తరగతికి ఇంటర్మీడియట్ ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఏ చంద్రకళ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరముకు గాను ప్రవేశాల కొరకు దరఖాస్తులను స్వీకరించడానికి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 22వ తేదీ నుండి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కలదని తెలిపారు. కావున అనాథలు, తల్లి లేక తండ్రి లేని వారు, బడి బయట పిల్లలు, బడి మానివేసిన వారు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కలదని తెలిపారు. మైనారిటీ విద్యార్థులకు అధిక అవకాశం ఉందని, ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే ప్రవేశం కొరకు పరిగణలోకి తీసుకొనబడుతుందని తెలిపారు. ఎంపిక చేసిన విద్యార్థులు వివరాలు తల్లిదండ్రుల ఫోన్లకు రాష్ట్రము నుండి నేరుగా మెసేజ్ ద్వారా పంపబడుతుందని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థినితో పాటు తల్లిదండ్రుల యొక్క ఆధార్ కార్డులు, విద్యార్థిని ఫోటో, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రము, చిరునామా తో కూడిన సెల్ నెంబర్ తప్పక ఆన్లైన్లో జతపరచాలన్నారు. ఈ అవకాశాన్ని అవకాశమున్నవారు తప్పక సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివరాలకు మా పాఠశాలలో సంప్రదించవచ్చునని తెలిపారు.

## ఖైదీలకు అన్ని వసతులు ఉండాలి

**– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్: ఖైదీలకు అన్ని వసతులు సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అనంతపురం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం పట్టణంలోని సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి వారు ఖైదీలు ఉండు గదులను, వంట గదులను, పరిసర ప్రాంతాలను వారు పరిశీలించారు. అనంతరం ఖైదీలతో కాసేపు మాట్లాడుతూ మీకు ఎవరికైనా న్యాయవాదని పెట్టుకునే సోమత లేనియెడల ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని అటువంటి వారు మీ జైలు సూపర్డెంట్ బ్రహ్మారెడ్డికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. మీ సమస్యలు ఏమైనా ఉన్న యెడల నేరుగా గాని, సబ్ జైల్ సూపర్డెంట్ గాని తెలుపవచ్చునని తెలిపారు.



ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నూర్ మొహమ్మద్ బాలసుందరి, జైలు సూపర్డెంట్ బ్రహ్మారెడ్డి, జైలు సిబ్బంది, పిఎల్వి షామీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు..



రొళ్ల మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల నీలకంఠాపురం ఆర్చ్ క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగినది ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు విషయం తెలుసుకున్న అక్కడి స్థానికులు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి ఎవరు ఏ గ్రామానికి సంబంధించిన వ్యక్తి అని చాలావరకు ప్రయత్నాలు చేసి వివరాలు తెలుసుకున్నారు అనంతరం గాయపడ్డ వ్యక్తి రొళ్ల గ్రామానికి చెందిన వ్యక్తి అని తెలియజేశారు గాయపడిన వ్యక్తిని అత్యవసర చికిత్స కోసం మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## అలరారించిన నృత్యాంజలి కార్యక్రమ వేడుకలు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణములోని కళా జ్యోతిలో మానస నృత్య కళా కేంద్రం వారి నృత్యంజలి కార్యక్రమ వేడుకలు అందరిని అలరారించాయని నాట్య గురువు మానస తెలిపారు. ఈ సందర్భంగా కళాజ్యోతిలో నృత్యంజలి కార్యక్రమం ప్రేక్షకుల్ని, అభిమానుల్ని, కళాకారుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం గురువు మానస మాట్లాడుతూ స్వర్గీయ నృత్య శిరోమనులకు ఈ నృత్యాంజలి కార్యక్రమం అంకితం చేయడం జరిగిందన్నారు. ముఖ్య అతిథులుగా తోలుబొమ్మలాట చిత్ర కళాకారులు దలవాయి చలపతి, రచయిత అండ్ దర్శకులు మురళీధర్, టీవీ అండ్ సినీ నటులు ఆకెళ్ళ గోపాలకృష్ణ, టీవీ అండ్ సినిమా నటులు అల్లరి అర్జున్, రంగస్థలం, సినిమా, బుల్లితెరల నటులు మల్లాది భాస్కర్, రంగస్థలం సకలవృత్తి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆనంద్, అబ్బా టీవీ డాక్టర్ హరిప్రసాద్, వరల్డ్ లెదర్ పప్పెట్ అవార్డు గ్రహీత చిదంబర రావు, సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్న కుమార్, కళాజ్యోతి కార్యదర్శి పాలెం వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా విచ్చేయడం జరిగిందన్నారు. . ప్రతిభ కనబరిచిన అందరికీ కూడా ముఖ్య అతిథుల చేత అభినందన పత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. తదుపరి మెమెంటోస్ పంపిణీ ద్వారా ఈ వేడుకలు ముగిశాయని వారు తెలిపారు.

# ఏపీలో సంస్థాగతంగా బలమైన పార్టీ బిజెపి

**– బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివ నారాయణ, జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి సంస్థగతంగా బలమైన పార్టీగా ఎదిగిందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివ నారాయణ పేర్కొన్నారు. గురువారం అనంతపురం జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా పదాధికారుల సమావేశం బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ సంఘటన మంత్రి మధుకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివ నారాయణ, జిల్లా ఇన్చార్జి లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జన సంఘ్ నుంచి కూడా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ నేడు ప్రపంచంలోనే అత్యధికంగా సభ్యత్వం కలిగిన పార్టీగా ఎదిగిందన్నారు. ఎందుకు ప్రధాన కారణం బిజెపి కార్యకర్తని ఎటువంటి స్వలాభం ఆశించకుండా దేశం కోసం, ధర్మం కోసం తన సొంత ఖర్చుతో పార్టీ కార్యక్రమాలకు వస్తూ నిరంతరం జాతీయ భావాలతో ఉంటూ పనిచేసే కొన్ని కోట్ల మంది కార్యకర్తల త్యాగాలతో భారతీయ జనతా పార్టీ దేశంలో మెజార్టీ రాష్ట్రాలలో అధికారం ఉందన్నారు.ఏ పార్టీలో అయినా కేవలం నాయకుడికి జై కొడతారని, కానీ బిజెపిలో భారతమాతకు జై కొడుతూ నిరంతరం ప్రజాసేవలో ఉంటారని తెలిపారు. స్వాతంత్రం నుంచి మిగిలిపోయిన ఎన్నో సమస్యలను నరేంద్ర మోడీ నాయకత్వంలో పరిష్కరించారని, నూతనంగా ఏర్పడిన మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు నిరంతరం ప్రజా సమస్యల పై పోరాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని,బూత్ స్థాయిలో పటిష్టమైన కమిటీలు ఏర్పాటు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు , రాష్ట్ర నాయకులు చిరంజీవి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి,అంకాల రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి, రత్నమయ్య, ప్రతాప్ రెడ్డి ,లక్ష్మీదేవి, వసుంధర,కిరణ్ గౌడ్ ,రత్నమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, విశ్వనాథ్, ఆదినారాయణ, అసెంబ్లీ కన్వీనర్లు, మండల అధ్యక్షులు, జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : రక్త హీనత, వడదెబ్బపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని (ఎనీమియా) సమస్య వస్తుందనీ. ఇది ఎర్ర రక్త కణాలకు రంగును ఇవ్వడమే కాక ఊపిరితిత్తుల నుంచి ఆక్సిజన్‌ను శరీరంలోని అన్ని అవయవాలకు తీసుకువెళ్తుందని తెలిపారు. తరచూ నీరు, ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవాలని, రోడ్ల మీద అమ్మే చల్లని,రంగు పానీయాలు,కలుషిత ఆహారం తీసుకోరాదని, తాజా కూరగాయలని ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలని,నీరు, పళ్ల రసాలు,కొబ్బరి నీళ్ళు ఎక్కువగా తీసుకోవాలని, భోజనం మితంగా తీసుకోవాలని, ఎవరైనా అస్వస్థకు గురి అయితే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని, పౌష్టి కాఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత గురించి తెలియ పరచి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు.ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మి పతి, ఆరోగ్య కార్యకర్త రాధ, ఎం ఎల్ హెచ్ పి సత్యమ్మ ఆశా కార్యకర్తలు శ్రీదేవి,లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## మహిళలకు అవగాహన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం మహిళలకు గృహహింస చట్టం పైన అవగాహన కార్యక్రమాన్ని, టింబక్త కలెక్టివ్ ఆర్థిక సహకారంతో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం కొత్త చెరువు మండల పరిధిలోని యర్రపల్లి గ్రామంలో మహాశక్తి సమైక్యా ఆద్వర్యంలో ఆదిశక్తి సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదిశక్తి సొసైటీ అధ్యక్షురాలైన అశ్వర్థమ్మ కొత్తచెరువు మండల సీఈవో జ్ఞానేశ్వరి ఆద్వర్యంలో యర్రపల్లి గ్రామంలో మహిళలకు ఉచిత న్యాయ సలహా కేంద్రంగా ఆదిశక్తి సొసైటీ సిబ్బంది నాటిక రూపంలో మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలపై జరుగుతున్న అఘాత్యాలు, చట్టాల పైన వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహాశక్తి "సీఈవో, రమీజాబీ" మహాశక్తి అసోసియేట్ "రవళి" ఆదిశక్తి సొసైటి కవిత పాలకవర్గం కమిటీ సభ్యులు సొసైటీ సిబ్బంది, గ్రామంలోని మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు.



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని సింహగిరి ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ ఈ సందర్భంగా తాగునీటి డ్రమ్మును స్థానిక అడ్వకేట్ గోవర్ధన్ రెడ్డి అందజేశారు. ప్రతిరోజు మంచినీళ్లను సిద్ధగిరి కు చెందిన సతీష్ కుమార్ సరఫరా చేస్తున్నా రని సింహగిరి ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ సభ్యులు తెలిపారు. వేసవికాలం సందర్భంగా నిత్యం పట్టణంలో ప్రజల దాహార్తిని తీర్చుడానికి ఈ చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు గోవర్ధన్ రెడ్డి, సతీష్ కుమార్, సింహగిరి ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహామూర్తి



మడకశిర,మేజర్ న్యూస్ : మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లి లోని కేంద్ర కార్యాలయం లో వైస్సార్సీపీ నియోజక వర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప, సత్య సాయి జిల్లా వైస్సార్సీపీ ఎస్సి సెల్ అధ్యక్షులు బుధవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా జగన్మోహన్ రెడ్డి వారిని ఆప్యాయంగా పలకరించారు.అనంతరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తూ, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో పార్టీ ని పటిష్టం చేయాలని వారికి ఆయన సూచించారు. అనంతరం నియోజకవర్గం లోని తాజా రాజకీయ పరిస్థితులను ఆయనకు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు జమ్మాని పల్లి నరసింహ మూర్తి వివరించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయ కర్త ఈరలక్కప్ప, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహ మూర్తి, నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆత్మీయ పలకరింపు



మడకశిర మేజర్ న్యూస్: తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని బుధవారం వైయస్సార్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో వైసీపీ యువ నాయకులు కురుబ శేషాద్రి జగన్ మెహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను జగన్మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. 2014 నుండి వైసీపీ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ, పార్టీలో వివిధ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ , నియోజకవర్గంలో పార్టీలో తనదైన ముద్ర వేసుకున్న శేషాద్రిని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అభినందించారు. నియోజకవర్గం లో పార్టీ సభ్యత్వ చేసిన నమోదు కార్యక్రమం ,ఇంటింటికి వైసీపీ పార్టీ కార్యక్రమాలలో ఆయన చురుగ్గా పాల్గొని సీనియర్ నాయకుల మన్నన పొందిన శేషాద్రిని ఆయన అభినందించారు. అనంతరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్సిపి విజయమే లక్ష్యంగా పనిచేయాలని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆయనకు సూచించారు.

# ప్లాస్టిక్‌ను నియంత్రణ చేద్దాం

### – ప్లాస్టిక్ రహిత పంచాయితీగా తీర్చి దిద్దుదాం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: నానాటికి పెరిగిపో తున్న ప్లాస్టిక్ వినియోగం వలన ప్రాణి కోటికి ప్రాణాంతకంగా మారిందని, ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే దుష్పరిణా మాలను గుర్తించి ప్రభుత్వం ప్లాస్టిక్ రహిత సమాజం కోసం చర్యలు చేపట్టిందని, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని విడ నాడి, ప్లాస్టిక్ రహిత పంచాయితీగా ముదిగుబ్బను తీర్చిదిద్దడా నికి అన్ని విధాలా సహకరించాలని పంచాయతీ సెక్రటరీ మంజుల కోరారు. గురువారం ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థాని క పంచాయతీ కార్యాలయంలో స్థానిక వ్యాపారులతో ప్లాస్టిక్ నిరోధం కోసం చేపట్టా ల్సిన చర్యల గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మనో హర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం కట్టడి చేయడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ క్రయ విక్ర యాలను, వినియో గాన్ని నిరోధించడానికి సహకరించాలన్నారు. ఏప్రిల్ నెల అనంతరం దుకాణా లలోనూ, హొటల్లు, తదితరాలలో ప్లాస్టిక్ వినియోగిస్తున్న అపరాధ రుసుములు వేయడం జరుగుతుం దన్నారు. ఈ సంద ర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ తమకు కొద్దిపాటి సమయం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి దివాకర్, సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రాయుడు, పలు వురు వ్యాపారులు, అధికా రులు ప్రజలు పాల్గొన్నారు.

## మహిళ ప్రాణాలు కాపాడిన పోలీసులు



లేపాక్షి, మేజర్ న్యూస్:తన భర్త చనిపోయిన సమయంలో వచ్చిన బీమా సొమ్ము కుటుం బ సభ్యులు తనకు ఇవ్వలేదని మన స్థాపం చెందిన ఓ మహిళ రైల్వే ట్రాక్పై పై ఆత్మహత్యకు ప్రయ త్నించగా హిందూ పురం అప్ గ్రేడ్ పోలీ సులు చాకచక్యంగా వ్యవహరించి ప్రాణాల నుండి రక్షించారు. సీఐ ఆంజనేయులు తెలిపిన వివరాల మేరకు.. లేపాక్షి కి చెందిన ఓ మహిళ తన భర్త ప్రమాదంలో మరణించినప్పుడు వచ్చిన పరిహారం డబ్బులను వారి కుటుంబ సభ్యులు మొత్తం తీసుకున్నా రని, అయితే ఆ డబ్బులు తన జీవనో పాధి ఇవ్వాలని కోరగా వారు ఆ డబ్బులు ఇవ్వనందుకు మనస్థాపం చెందిన మహిళ తను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. హిందూపురం రైల్వే స్టేషన్ దగ్గరకు వచ్చి మహిళ తన తల్లికి మొబైల్ లో మెసేజ్ చేసి నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను నా గురించి ఎవరు వెత కండి ,నా బిడ్డ జాగ్రత్త అని మెసేజ్ చేసి సెల్ స్విచ్ ఆఫ్ చేసింద న్నారు. వెంటనే తల్లి లేపాక్షి పోలీసులును సంప్రదించగా స్టేషన్లో విధులలో ఉన్న కానిస్టేబుల్ సాయి వెంటనే హిందూపూర్ రూరల్ అప్ గ్రేడ్ సిఐ చంద్ర ఆంజనేయులు కి సమా చారం అందిం చారు. వెంటనే 15 నిమిషాల్లో సెల్ లాస్ట్ సిగ్నల్ ద్వారా రైల్వే ట్రాక్ పైన ఉన్నట్టు గుర్తించి, ఆ ప్రాంతానికి వెళ్లి ఆ మహిళల ప్రాణాలను రక్షించారు. మహిళకు కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పచె ప్పారు.తమ బిడ్డ ప్రాణాలను కాపాడిన పోలీసులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గొంగిటిపల్లి లో పంటను పరిశీలించిన ఏడిఏ



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలం గొంగ టిపల్లి గ్రామంలో గురువారం రైతులు శ్రీనివాస్ రెడ్డి, దివాకర్ రెడ్డి, కళావతమ్మ ,చౌడి రెడ్డి ల వరి, రాగి పంట పొలాలను డిఆర్సి ఏ డి ఏ సనావుల్లా పరిశీలించారు. ముఖ్యంగా ఏడిఏ సనావుల్లా వరిలో కలుపు నివారణ చర్యలను చేపట్టాలని రైతులకు సూచనలు ఇచ్చారు. అలాగే వరిలో పొటాష్ ఎరు వు వాడకం ఆవశ్య కతను ఎకరాకు దుక్కిలో 25 కేజీలు పై పాటుగా వాడాలని రైతులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ అధికారి శ్రీలత, ఏఈఓ పుష్పలత, ఆర్ ఎస్ కె సిబ్బంది తిరుమలేష్, రైతులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం అక్రమ కట్టడాలు తొలగించండి

### – మున్సిపల్ చైర్మన్, డిఈ రమేష్ కుమార్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో పలుచోట్ల డ్రైనేజీ కాలువలు ఆక్రమించుకొని భవన నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, దీని వల్ల కాలువల్లో చెత్తా చెదారాలతో పేరుకుపోయి ఎక్కడికి అక్క ఆగిపోతుందని దానితో డ్రైనేజీ కాలవ నీరు రోడ్లపైకి వస్తున్నాయని, కాలువలు శుభ్ర పరచాలంటే ఆక్రమణ అడ్డుగా నిలుస్తుందని ప్రజలు గమనించుకొని అక్రమణలు తొలగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ గురువారం ముక్కిడిపేటలోని పలు వీధుల్లో పర్యటించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నసీరా బాను, టిడిపి నాయకులు అమరనాథ్ కింగ్ షఫీ ఆంజాద్ సురేష్ నాయక్ సుమోశీన, నూరుల్లా డైమండ్ బాబా దేశాయి మురళి, ఎంహెచ్ఓ శోభన్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# లక్షలాది భక్త జనం.. బందోబస్తు పటిష్టం..

## ♦ ప్రశాంతంగా ముగిసిన ఖాద్రీ నృసింహుని రథోత్సవం

## ♦ అడుగడుగునా భద్రత - ఎస్పీ రత్న స్వీయ పర్యవేక్షణ



కదిరి, మేజర్ న్యూస్: కాటమరాయుడు.. కదిరి నరసింహుని బ్రహ్మ రథోత్సవం ప్రశాంత వాతావరణం మధ్య గోవింద నామస్మరణతో కదిరి పురవీధుల్లో ఠీవిగా సాగింది . వారం రోజులుగా ఆధ్యాత్మిక శోభతో అలరారిన ఖాద్రి నృసింహుని రథోత్సవం పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్య కన్నుల పండుగగా ముగిసింది. వారం రోజులుగా జిల్లా ఎస్పీ రత్న కదిరి ఉత్సవాల నేపథ్యంలో పకడ్బందీ ప్రణాళికతో బందోబస్తు నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా గురువారం ఖాద్రి నృసింహుని రథోత్సవం సందర్భంగా లక్షలాదిగా తరలి వచ్చిన భక్తులకు ఎక్కడ ఏ చిన్నపాటి అంతరాయం కలగకుండా దిగ్విజయంగా బందోబస్తు నిర్వహించడం అభినం దనీయం. కాగా లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం ప్రారంభమైనప్పట నుంచి వేడుక ముగిసే దాకా జిల్లా ఎస్పీ రత్న స్వయంగా అసంఖ్యాకమైన భక్తుల మధ్య స్వయంగా విధులు నిర్వర్తించడం విశేషం. అడుగడుగునా భద్రతను పెంపొందించేలా పోలీసు సిబ్బందికి సూచనలిస్తూ ముందుకు సాగారు ఎస్పీ.



దేవాలయం లోపల, సమీపంలో, వాహనాల పార్కింగ్ తదితర ప్రాంతాలను పోలీస్ అధికారులతో కలిసి ఉదయం నుంచే పరిశీలించి, బందోబస్తు ఏర్పాట్లపై సూచనలు చేశారు. డి.ఎస్.పిలు, సిఐలు , ఎస్సైలు, ప్రత్యేక పోలీసు బలగాలతో, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ రథోత్సవం విజయవంతంగా ముందుకు సాగేలా పగడ్బందీగా అమలు చేసిన ప్రణాళిక



సత్ఫలితాలను ఇచ్చింది. ఆలయ ఈఓ, చైర్మన్, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులతో కలసి ఎస్పీ మాడవీధులలో రథోత్సవానికి ముందే పర్యటిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సిస్టమ్, డ్రోన్ కెమెరాలతో రథోత్సవం ప్రాంతంతో పాటు పరిసరాలను పోలీసులు జల్లెడ పట్టారు. దీంతో తెలుగు రాష్ట్రాల నుండే గాక కర్ణాటక, తమిళనాడు నుండి తరలివచ్చిన అసంఖ్యాకమైన భక్త జనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. మొత్తం ఆరుగురు డిఎస్పీలు, 20 మంది సీఐలు , 40 మంది ఎస్ఐలు సుమారు 500 మంది సివిల్ పోలీసులు, వంద మంది స్పెషల్ పార్టీ, ఆర్మ్డ్ రిజర్వుడు, 90 మంది ఏపీఎస్పీ పార్టీలతో కలిపి మొత్తం 700 మంది రథోత్సవం బందోబస్తులో పాల్గొన్నారు. ట్రాఫిక్ ను నియంత్రిస్తూ, పార్కింగ్ స్థలాల వద్ద సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీసులు అంకిత భావంతో విధులు నిర్వర్తించిన పోలీస్ అధికారులను, వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## హుండీలో బంగారాన్ని దొంగలించేందుకు

# యత్నించింది ఇంటి దొంగలే

### - విచారించి నేరస్తులపై చర్యలు తీసుకుంటాం - జిల్లా దేవదాయ ధర్మదాయ శాఖ అధికారి ఆదిశేషనాయుడు

ఉరవకొండ , మేజర్ న్యూస్:. మార్చి 18వ తేదీ మంగళవారం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి హుండీలో భక్తులు వేసిన నగదు కానుకుల లెక్కింపులో భాగంగా భక్తులు హుండీలో నిలువు దోపిడీ కానుకగా స్వామి హుండీలో సమర్పించిన ఐదు తులాల బంగారాన్ని దొంగలించేందుకు యత్నించింది ఆలయ సిబ్బందే అని స్పష్టంగా తెలుస్తోందని, అయితే పూర్తి విచారణ చేసి దొంగతనానికి యత్నికించిన నేరస్తులపై చర్యలు తీసుకుంటామని జిల్లా దేవదాయ శాఖ అధికారి ఆదిశేష నాయుడు తెలిపారు. గురువారం సాయంత్రం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన హుండీలో బంగారు సొత్తులు అపహరించేందుకు యత్నించిన ఘటనపై జిల్లా దేవదాయ శాఖ అధికారి విచారణ చేపట్టారు. ఆలయ అధికారి సాకే రమేష్ బాబు, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, ఆలయ సిబ్బంది నుంచి పూర్తి వివరాలు సేకరించారు. జిల్లా



దొంగలించేందుకు యత్నించిన బంగారు సొత్తులు

దేవాదాయ శాఖ అధికారి మాట్లాడుతూ ఆగస్టు 18 వ తేదీ మంగళవారం హుండీల్లో కానుకలను లెక్కించి సంబంధిత నగదును బ్యాంకు వారికి జమ చేసినట్లు తెలిపారు. ఆ సమయంలో హుండీలో భక్తులు వేసిన బంగారం తన దృష్టికి రాలేదన్నారు. మీడియా ద్వారా సమాచారం తెలియడంతో విచారణ చేపట్టినట్లు చెప్పారు . హుండీలో భక్తులు వేసిన బంగారాన్ని అధికారుల దృష్టికి తెలపకుండా ఆలయ సిబ్బంది గోప్యత ను పాటించినట్లు తెలుస్తోందన్నారు . పర్యవేక్షణ అధికా రిగా ఉన్న తనకు తెలియకుండా తిరిగి దొంగలించిన బంగారాన్ని గుట్టుగా హుండీలో వేయడం పథకం ప్రకారమే ఆలయ సిబ్బంది కుట్ర పన్నినట్లు స్పష్టమవుతోందని తెలిపారు. హుండీలో బంగారాన్ని వేసిన భక్తులు వేలూరు వనజాక్షమ్మ, వేలూరు రంగయ్యను సమక్షంలో హుండీలో బంగారాన్ని పరిశీలించగా భద్రంగా ఉందని, అందులో బంగారు ముక్కర లేనట్లు జిల్లా దేవదాయ శాఖ అధికారి తెలిపారు. ఇందులో ఆలయ అధికారి నిర్లక్ష్యం కనిపి స్తోందని, పూర్తి విచారణ జరిపి బంగారు సొత్తులు దొంగలించేందుకు కుట్ర పన్నిన ఇంటి దొంగలపై చర్యలు తీసుకుంటామని జిల్లా దేవదాయ శాఖ అధికారి ఆదిశేషనాయుడు తెలిపారు .

# రోడ్డు ప్రమాదాలు నివారించండి..

### - ఆటో డ్రైవర్లకు రూరల్ పోలీసులు సూచనలు

తాడిపత్రి మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదాలు నివారించండి అంటూ ఆటో డ్రైవర్లకు రూరల్ పోలీసులు సూచనలు తెలియజేశారు. ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు తాడిపత్రి రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి ఆటో డ్రైవర్లకు జరుగుతున్న ఆటో ప్రమాదం దృష్టిలో ఉంచుకొని సూచనలు తెలియజేశారు. ప్రమాదాల నివారించడం కోసంఆటో డ్రైవర్లు లైసెన్స్ లేకుండా ఆటోలును నడపకూడదు. ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించుకో కూడదు. ఆటోలలో డ్రైవర్ ప్రక్కన ప్యాసింజర్లను కూర్చోపెట్టుకోకూడదు. ఆటోలలో డ్రైవర్ ప్రక్కన అదనంగా సీట్లను, కడ్డీలను, ఎలక్ట్రానిక్ ఫిట్టింగ్స్, స్పీకర్లను కానీ ఏర్పాటు చేసుకోకూడదు.కండీషన్లో ఉన్న ఆటోలను మాత్రమే నడపాలి. వాహనానికి ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ తప్పకుండా ఉండాలి. ఆటోలను అతివేగంగా, అజాగ్రత్తగా నడపకూడదు.



సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనము నడపకూడదు. లగేజి ఆటోలలో ప్యాసింజర్లను ఎక్కిం చుకోకూడదు. ఆటోలలో ఓవరు లోడుతో కానీ, పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించుకోవడం కానీ చేయకూడ దన్నారు. అట్టి వాహనాలపై మోటార్ వాహన చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకొనబ డుతాయి హెచ్చరించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి



## అసెంబ్లీలో స్పీకర్, మంత్రి లోకేష్‌ను కలిసిన పరిటాల కుటుంబ సభ్యులు



చెన్నేకొత్తపల్లి,/రామగిరి మేజర్ న్యూస్: అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పరిటాల కుటుంబ సభ్యులు స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిశారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే సునీత పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో సమావేశాల్ని చూసేందుకు పరిటాల సునీత సోదరి లక్ష్మీ, పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన, కుమారుడు జూనియర్ పరిటాల రవీంద్ర, కూతురు అమైరా రవీంద్ర అసెంబ్లీకి వచ్చారు. విజిటర్స్ గ్యాలరీలో కూర్చుని అసెంబ్లీ సమావేశాల్ని వీక్షించారు. మధ్యాహ్నం భోజన సమయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు గారిని కలిశారు. ఎమ్మెల్యే సునీత తన కుటుంబ సభ్యుల్ని స్పీకర్ ఎంతో ప్రేమగా పలుకరించారు. ఆ తర్వాత ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిశారు. లోకేష్ వారిని ఎంతో ఆప్యాయంగా పలుకరిస్తూ.. శ్రీరామ్ కుమారుడు, కూతుర్ని ఎత్తుకుని ముద్దాడారు. కుటుంబ సభ్యులు అంతా బాగున్నారా అంటూ లోకేష్ ఆరా తీశారు. మంత్రి లోకేష్ తో వారు ఫోటోలు దిగారు. స్పీకర్ తో పాటు మంత్రి లోకేష్ తమ కుటుంబసభ్యులను ఎంతో ఆప్యాయంగా పలుకరించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు.

# ముందస్తు ఆడ్మిషన్లు నిర్వహిస్తున్న నారాయణ స్కూల్ ను సీజ్ చేయాలి

**నారాయణ విద్యాసంస్థలకు ప్రత్యేక జీఓ ఉందా?**

**ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల డిమాండ్**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** విద్యాసంవత్సరం ముగియక ముందే 3వ తరగతి విద్యార్థులకు 10వ తరగతి సబ్జెక్టులకు సంబంధించిన తరగతులు బోధిస్తున్న నారాయణ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వేలకు వేలు ఫీజులు కట్టించుకుని ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న నారాయణ స్కూల్ ను వెంటనే సీజ్ చేయాలని గురువారం ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు ఆంజనేయులు, బంగి శివ డిమాండ్ చేశారు. నారాయణ విద్యాసంస్థల్లో ఎన్నో అవినీతి, ఆరోపణలు వచ్చినా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోక పోవడం దురదృష్టకర మన్నారు. తూతూ మంత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. ఈ ఘటనను మండల విద్యాశాఖ అధికారిణి నాగమణి దృష్టికి తీసుకెళ్లారు. చర్యలు తీసుకోని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. దీంతో ఎంఈఓ నాగమణి విద్యాసంస్థకు చేరుకుని ముందస్తుగా 10వ తరగతి క్లాసులు నిర్వహిస్తున్నారా? అంటూ 9వ తరగతి విద్యార్థులను విచారించారు. అనంతరం, సంబంధించిన పుస్తకాల గదిని ఆమె సీజ్ చేశారు. ముందస్తు అడ్మిషన్లు జరిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ తో పాటు కార్తీక్, వలి, నవీన్, మహబూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ వారి ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**పాల్గొన్న మీసేవ నిర్వాహకులు, టిడిపి నాయకులు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఇతర ప్రజా సేవలను అందించడానికి గ్రామ సచివాలయాలతో పాటు, మీసేవ కేంద్రాలకు నిర్వహణ బాధ్యత అనుసంధానం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు బెలుగుప్ప, కనేకల్ మండలం మీసేవ నిర్వాహకులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున గురువారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పాలాభిషేకం చేసి అభినందనలు తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు మీసేవ కార్య నిర్వాహకులు మాట్లాడుతూ రాష్ట్రఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో మీ సేవకు పూర్వ వైభవం తెస్తానన్నడం సంతోషదాయకమని, గత ప్రభుత్వంలో సచివాలయ పేరుతో మీ సేవ నిర్వీర్యం చేశారని, వాట్సాప్ సేవలు ప్రారంభించి మీ సేవలలో సేవలు కల్పిస్తామనటం హర్షనీయమని, సచివాలయాలు, వాట్సాప్ తో పాటు మీ సేవలకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారురని, మీ సేవలు ద్వారా ప్రజలకు మరింత సేవ అందిస్తామన్నారని, గత ప్రభుత్వములో మేము ఆర్థికంగా అనేక ఇబ్బంది పడ్డామని, మంత్రి పాదయాత్రలో ఇచ్చిన వినతి పత్రంపై స్పందించి మీసేవ వారికి ప్రాధాన్యం ఇచ్చారన్నారు. అలాగే మన నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మన నియోజకవర్గానికి అభివృద్ధికి ఎంత కృషి చేస్తున్నారంటే 2047 స్వర్ణ యుగానికి అభివృద్ధి కొరకు స్పెషల్ ప్రాజెక్టు కింద నాలుగు నియోజకవర్గాలు తీసుకుంటే అందులో ఉరవకొండ ఉండడం హర్శనీయమని, మన నియోజవర్గం అభివృద్ధిలో ముందుంటుందన్నారు. మీసేవ నిర్వాహకులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సమయంలో ఐటి మంత్రి మీ సేవపై స్పందించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మీసేవ రాష్ట్ర నిర్వాహకులు జి. గోవిందరాజులు, నాగభూషణ, గంగవరం ధను, కృష్ణ, కాలువపల్లి రఘు, కనేకల్ మండలం ఎం. శివ, గోపాల్, కృష్ణారెడ్డి, ఉమేష్, మన్నన్ భాష, శంకర్, టిడిపి నాయకులు బాలాజీ, జనసేన మండల అధ్యక్షులు సుధీర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ సీఎం ను కలసిన వైసీపీ నాయకులు



**గుత్తి, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ సీపి అద్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని గుత్తి వైసిపి నాయకులు గురవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గుత్తి పట్టాణానికి చెందిన వైసీపీ జిల్లా అద్యక్షుడు సివి రంగారెడ్డి నాయకులు మధుసూదన్ రెడ్డి, రమణరెడ్డి, విజయ్ తదితరులు మాజీ సీఎం వైస్ జగన్ తో తాడేపల్లిలో అయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి అందరూ సమన్వయంతో కృషి చేయాలని వైయస్ జగన్ సూచించినట్లు తెలిపారు. అంతేకాకుండా రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరిని కలపుకోని వైసిపి మద్దతుదారులు గేలిపించే విదంగా కష్టపడాలని అయన తెలియజేశారన్నారు.

# ఏఈ ప్రసన్న పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి బి సురేష్**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో గురువారం ఆలూరు రోడ్ లోని ఏపీఎస్పీడీసీఎల్ ఏడిఈ కార్యాలయంలో టౌన్ ఇంచార్జ్ ఏఈ ప్రసన్న ఉదయం 9 గంటలకు ఆఫీస్ కార్యాలయానికి రావాల్సి ఉన్న 11:35 నిమిషాలు అవుతున్న ఇప్పటివరకు ఏఈ ఆఫీస్ కార్యాలయానికి రాలేదు. ఈ సందర్భంగా గుంతకల్లు డివిజన్ కమిటీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి బి సురేష్ విషయం కనుక్కుందామని ఫోన్ చేస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ లో ఉన్నది. ఈయన ప్రతిరోజు ఆదోని నుండి గుంతకల్లు కు రావాల్సి ఉన్నది. ఈయన కోసం ఆఫీస్ కాంపౌండ్ లో అనేక మంది నిరీక్షించడం జరుగుతున్నది. ఆఫీస్ సిబ్బందితో మేము మాట్లాడితే ఏఈ ఎక్కడికి వెళ్ళినాడు, లీవ్ ఏమన్నా పెట్టినాడా అని అడిగితే లీవ్ పెట్టలేదని ఇప్పటి వరకు ఆఫీస్కే రాలేదని తెలుపుతున్నారు. ఇతను విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం, బాధ్యత రహితంగా ఆఫీసుకు టయానికి రాకపోవడం ప్రజలతో దురుసుగా మాట్లాడడం జరుగుతున్నది. ఇప్పటికైనా ఇతని మీద జిల్లా అధికారులు స్పందించి ఇతని మీద క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నామని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి బి సురేష్ తెలిపారు.

# ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరాకరించిందని యువకుడు ఆత్మహత్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని గిర్రాజు కాలనీకి చెందిన బద్దెల ఓబు నాథ్ (35) తాను ప్రేమించిన అమ్మాయి పెళ్ళికి నిరాకరించిందని మనస్థాపం చెంది తన ఇంటిలోనే ఎవరూ లేని సమయంలో గవాచికి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు టైల్స్ వర్క్ చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకునేవాడు. సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోస్టుమార్టం జరిగిన తర్వాత మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# బ్యాంకు రుణం తీర్చలేక రైతు రైలు కింద పడి ఆత్మహత్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా రూరల్ మండలం కృష్ణంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉజ్జినప్ప (50) వ్యవసాయానికి బ్యాంకుల వద్ద రుణం తీసుకొని పంటలు సరిగా పండక, ఆ రుణం ఎలా తీర్చాలో తెలియక ధర్మవరం మండలం కందుకూరు గ్రామ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకునేవారు. కానీ వ్యవసాయం చేస్తూ పంటలు సరిగా పండక పోవడం బ్యాంకుకు చెల్లించాల్సిన ఋణమును ఎలా కట్టాలి అంటూ మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నారని ధర్మవరం జి అర్ పి రైల్వే పోలీసులు తెలిపారు. మృతులకు ఇద్దరు కుమారులు భార్య అరుణ ఉన్నారు. రైల్వే పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని బంధువులు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



# చిరంజీవి అభిమానుల ఆధ్వర్యంలో చలివేంద్రం

**చలివేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి నాయకుడు బి ఎం నాదల్**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అఖిలభారత చిరంజీవి యువత, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాల సందర్భంగా అభిమానుల ఆధ్వర్యంలో పట్టణంలోని నేతాజీ రోడ్డు లో గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని టిడిపి నాయకులు బి ఎం నాదల్, చిరంజీవి అభిమాన సంఘం ప్రెసిడెంట్ హరికృష్ణ, డీటీ గౌతమ్ మొదటి రోజు సందర్భంగా మజ్జిగ వితరణ చేయటం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎండ ప్రభావం ఎక్కువగా ఉంది కావున అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రాకూడదని ప్రజలకు సూచించారు. ఎండల ప్రభావానికి గురి కావడం వల్ల వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. గ్లూకోస్, నిమ్మరసం, పళ్ళ రసాలు వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. శరీరం డిహైడ్రేషన్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో చిరంజీవి , రామ్ చరణ్ అభిమానులు పాల్గొన్నారు

## 3 నెలల్లోగా వ్యవసాయ విద్యుత్
# సర్వీసులు ఇవ్వండి

**అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ.**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ధరఖాస్తు చేసిన 3నెలల్లోపు ప్రతి రైతుకు కొత్త వ్యవసా య విద్యుత్ సర్వీసులు మం జూరు చేయాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో గురువారం ఆయన మాట్లాడుతూ...తమ నియో జకవర్గంలో విద్యుత్ పై ఆధారపడ్డ వ్యవసాయ రంగం అనేక సమస్యలు ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తపరిచారు. దరఖా స్తు చేసి ఏడాదిన్నరైనా వ్యవసాయ సర్వీసులు ఇవ్వటంలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. వెనుకపడ్డ రాయదుర్గం ప్రాంతం లో 2025 జనవరి నాటికి 513 మంది ధరఖాస్తుదారులు ఎదురు చూస్తుండగా కేవలం 36 మంజూరు చేశారని వివరించారు. 600 నుండి 700 అడుగులలోతు వరకు బోర్లు వేసినా నీరు పడటం లేదన్నారు. ఒకవేళ ఎవరికైనా నీరు పడ్డా విద్యుత్ సర్వీసులు ఆలస్యం కారణంగా పంటలు వేసుకోలేని పరిస్థితులు రైతులను వేధిస్తున్నాయన్నారు. నియోజక వర్గంలో 12 సబ్ స్టేషన్లు మంజూరైనా.. నేటికి పనులు జరగలేదన్నారు. కొత్త విద్యుత్ లైన్ల ఏర్పాటుకు 464 కిలో మీటర్ల కండెన్సర్ (అల్యూమిని యం వైర్) కావాల్సి ఉందన్నారు. త్వరితగతిన వీటిని మంజూరు చేయడంతో పాటు వ్యవసాయ సర్వీసులు వెంటనే మంజూరుచేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన విన్నవించారు.

# మద్దతు ధర పై పప్పుశెనగ కొనుగోలు కొరకు రైతులు నమోదు చేసుకోండి - ఏవో పృథ్వీ సాగర్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా రైతుల పండించిన పప్పు శెనగను కనీస మద్దతు ధరపై కొనుగోలు చేయుటకు రైతులు వారి యొక్క వివరములను రైతు సేవా కేంద్రాల యందు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్ తెలిపారు. ప్రభుత్వము కనీస మద్దతు ధరగా రూ.5650లుగా నిర్ణయించడం జరిగిందని, కావున మండలంలోని పప్పు శనగ పండించిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని తెలపడమైనది.







# ప్రపంచ అటవీ దినోత్సవం...

## అడవుల రక్షణ అందరి బాధ్యత..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

అడవులు, చెట్ల ప్రాముఖ్యతను గురించి అవగాహనా కోసం ఐఖ్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 2012 వ సంవత్సరంలో ప్రతి యేటా మార్చి 21 వ తేదీన ప్రపంచ అటవీ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించింది. 2025 వ సంవత్సరము లో ఒక థీమ్ ని నిర్ణయించిది. అది ఏమనగా అడవులు, ఆహారం. ఇవి రెండు భూమి మీద వున్న ప్రతి జీవరాశికి చాలా అవసరం.

అడవులను తరచుగా భూమి ఊపిరితిత్తులు అని చెప్తారు. ఎందుకంటే అవి వాతావరణ మార్పులకు కారణమయ్యే గ్రీన్‌హౌస్ వాయువు అయిన కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహిస్తాయి. అన్ని జీవులకు అవస రమైన ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. అడవులు వాతావరణ మార్పులను తగ్గించడంలో సహాయపడటమే కాకుండా, అవి లెక్కలేనన్ని జాతుల మొక్కలు, జంతువుల కు ఆవాసాలను కల్పిస్తాయి. వర్షాలు కురవటానికి, తద్వారా పంటలు పండటానికి దోహదపడతాయి. నేల కోతను నిరోధిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజల జీవనోపాధికి తోడ్పడతున్నాయి. మరి అటువంటి అడవిని తల్లిగా గౌరవించి, కాపాడుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. ప్రపంచంలో జనాభా పెరిగే కొద్ది చాలావరకు మనకు వృక్ష సంపద తరిగిపో తుంది. ఫలితంగా వాతావరణంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అందులోనూ జనాభా పెరిగే కొద్దీ



**డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి**
**అసోసియేట్ డీన్**
**శ్రీ కృష్ణదేవరాయ ఉద్యాన కళాశాల, అనంతపురం**

వారి అవసరాలకు అనుగుణంగా వాహనాల వినియోగం మొదలైన వాటి కారణంగా గాలి సైతం కలుషితంగా మారి ఎన్నో అనర్థాలకు దారితీస్తుంది. అడవుల ప్రాముఖ్యతప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల్లో వాతావరణ మార్పులనేవి ప్రమాదకరంగా మారుతున్నాయన్నారు. ఉత్తర, దక్షిణ ధృవాల్లో మంచు పర్వతాలు కరిగిపోతున్నా యన్నారు. ఫలితంగా సముద్రాల్లో నీటి మట్టం పెరుగుతున్నది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అటవీ సంపద బాగా విస్తరించి వుంది. అందు వల్ల ఈ అడవుల్లో అనేక రకాల వన్య ప్రాణులు, అరుదైన వృక్ష జాతులు వున్నాయి. అందులో ముఖ్యముగా గాలిబు డగ, నన్నారి గడ్డలు, ఎర్రపోలికి, తెల్ల పోలికి, ఏగిస, నక్షత్రాల మొక్క, నెమలి, గుంట నక్కలు, జింకలు, చిరుతలు, హైనాలు,తోడేళ్లు, నక్కలు, ఎలుగుబంట్లు కూడా వున్నాయి.

### ఉమ్మడి అనంతపురం జిల్లాలో వున్న అరుదయిన మొక్కలు




**గాలి బుడగ దీని శాస్త్రీయ నామం-** హిల్డగార్డియా పాపులిఫోలియా ఇది స్టేర్క్యులియేసి కుటుంబానికి చెందినది. ఇది కేవలం అనంతపురం జిల్లాలో తప్పు ఎక్కడ పెరగదు. కావున ఇది ఐయుసిన్ లో అంతరించే ప్రమాదం లో ఉంది. దీని బెరడును కుక్కకాటు కు మందుగా వాడతారు.

**ఎర్ర చిల్ల దీని శాస్త్రీయ నామం-** క్రోటాన్ స్కాబియోసాస్. ఇది యుఫోర్బియేసి కుటుంబానికి చెందినది. ఇది కూడా ఎండమిక్ జాతి అనగా ఒక ప్రాంతానికి మాత్రమే పెరుగుతుంది. ఈ జాతి సంతతి కూడా చాలా తక్కువగా వుంది. దీని విత్తనాలు పాము కాటు, తేలు కాటు నివా రణకు, బెరడును ల్యూకేమియా (తెల్లబట్ట) నివారణకు వాడతారు.

**నన్నారి గడ్డలు దీని శాస్త్రీయ నామం-** డెకాలపిస్ హామిల్టోనై. ఇది అపోసైనేసి కుటుంబానికి చెందినది. ఇది కూడా అంతరించి పోయే ప్రమాదం లో వుంది.దీని వేర్లు నుండి వచ్చే రసం ని కడుపు నొప్పి,గ్యాస్ట్రిక్, అల్సర్లు, రక్తం శుద్ధి చేయడం లో బాగా సహాయ పడుతుంది.

**నక్షత్రాల మొక్క దీని శాస్త్రీయ నామం-** బ్రాకి స్టెల్మా పుల్లఐ.ఇది అపోసైనేసి కుటుంబానికి చెందినది. ఈ మొక్కను కొత్తగా కనుగొన్నారు. కావున దీనికి జాతి పేరు శ్రీ కృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయంలో బోటనీ విభాగం లో ప్రొఫెసర్ గా పనిచేసి రిటైర్డ్ గా వున్న పుల్లయ్య మీద దీనికి పుల్లఐ అని నామకరణం చేశారు. ఇది చాలా అరుదైన జాతి.


**డాక్టర్. ఎల్.నాగిరెడ్డి**
**సహాయ ఆచార్యులు**
**పర్యావరణ శాస్త్ర విభాగం**
**శ్రీ కృష్ణదేవరాయ ఉద్యాన కళాశాల, అనంతపురం**

**బ్రాకి స్టెల్మా అనంతపురెన్సీ**

ఇది కూడా అపోసైనేసి కుటుంబానికి చెందినది. దీన్ని గోరంట్ల కొండల్లో కనుగొన్నారు. కావున దీని జాతి పేరు అనంతపురం జిల్లా పేరుమీదగా అనంతపురంన్సీ అని పేరు పెట్టారు. ఇది కూడా చాలా అరుదైన జాతి.

**యుఫోర్బియా రవిఐ**

ఇది యుఫోర్బియేసి కుటంబానికి చెందినది. ఇది కూడా కొత్తగా గుర్తించిన మొక్క. ఈ మొక్క జాతి పేరును శ్రీ కృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం లో బోటనీ విభాగము లో ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ప్రొఫెసర్. బి. రవి ప్రసాద్ పేరుతో ఈ మొక్కకు యుఫోర్బియా రవిఐ అని పేరు పెట్టారు. ఇన్ని రకాల అరుదైన మొక్కలు, వన్య ప్రాణులున్న మన జిల్లాలో మనం అందరం అడవులుకు నిప్పు పెట్టకుండా, అడవి జంతువులును, పక్షులను వేటడకుండా, అడవులను నరకకుండా ఉంటే మన ప్రకృతి చాలా అందంగా వుండటమే కాకుండా మనము కూడా చాలా ఆరోగ్యవంతులు గా వుంటామని శ్రీకృష్ణదేవరాయ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎన్. నారాయణరెడ్డి, శ్రీకృష్ణదేవరాయ ఉద్యాన కళాశాల పర్యావరణ శాస్త్ర విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ ఎల్ నాగిరెడ్డి లు తెలిపారు.



# మెట్టు గోవిందరెడ్డి చూపు జనసేన వైపు అని అబద్ధపు మాటలు కట్టి పెట్టండి

### కార్యకర్తలకు మెట్టు అండగా ఉంటాడు

### కన్వీనర్ పార్టీ బ్రహ్మానంద రెడ్డి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రాయదుర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి జనసేన వైపు చూస్తున్నారని అపద్ధపు మాటలు మాట్లాడడం సరికాదని, కొంతమంది పని కట్టుకొని బురద చల్లడం ఎంత మాత్రం సమంజసం కాదని గోవింద్ రెడ్డి పై మాట్లాడే ముందు మీరు మీ బతుకు ఏమో ఆలోచించి మాట్లాడాలని కనేకల్ వైసీపీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యాలయం నందు వైసిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ఒక మంచి వ్యక్తిని విమర్శించడం కన్నా మీరు చేసినటువంటి పనులేమో ఒకసారి గుర్తు తెచ్చుకో, కానీ ఆయనను పార్టీ మారే ఆలోచన లేదు నీతి మాటలు చెప్పేవారు ఏ పార్టీలో ఉండి ఏ పార్టీలో ఉన్నారో చెప్పండి అన్నారు. మెట్టు గోవింద్ రెడ్డి ఈరోజు ప్రజల సొమ్ము ఆశించలేదు. ఏ ప్రజా ప్రతినిధితోనైనా డబ్బు ఆశించలేదు ఆయన ఎన్నో ప్రజాసేవలు కూడా చేసినారు కానీ ఆయన ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఈరోజు జగన్మోహన్ రెడ్డి ఆయనను గుర్తించి ఒక మంచి స్థాయిలో రాయదుర్గం నియోజకవర్గంలో నంబర్ వన్ లీడర్గా గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు. ఈరోజు పార్టీలో ఆయన ఎన్నో కార్యక్రమాలు పెట్టి కార్యకర్తలకు నేనున్నాను అనే భరోసా ఇస్తున్నారు. ఈరోజు ఆయనకు కార్యకర్తలు మేమున్నామని ఆయన వెంట నడుస్తున్నారు. దానిని చూసి ఓర్వలేక ఆయన పైన నిందలు వేయడం సరైన పద్ధతి కాదని ఈ ప్రెస్ మీట్ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. కనీసం నీకు మానవత్వం ఉంటే ప్రజలకు మంచి చేసే కార్యక్రమంలో ఉండు కానీ వైయస్సార్ పార్టీ కి చెడ్డ పేరు తేవడానికి మీరు ముందుకు వస్తే ఊరుకునే ప్రసక్తే ఉండదు. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి నేనున్నాను మీ వెంట అనే కార్యకర్తలకు భరోసా ఇచ్చినప్పటి నుండి కార్యకర్తలు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ నిలదీసే పరిస్థితి ఉంది. కనుక మెట్టుగోవింద్ రెడ్డి ని కార్యకర్తలు గాని ఏమైనా నిందలు మోపితే మీకు వెంటనే సరియైన గుణపాఠం నేర్పే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా సిగ్గు లజ్జ ఉంటే మనిషిగా మారి మీరు ప్రజాసేవలు చేయాలి, దానికి అందుబాటులో ఉండు అప్పుడు మీకు మంచి పేరు వస్తుంది. లేకుంటే చెడపకు రా చెడేవు అని పెద్దలు చెప్పినారు ఆ సామెత మీకు అంతో ఇంతో వచ్చింది. కనుక రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి చేసి మంచి వ్యక్తిగా మార్పు తెచ్చుకొని చూడు అప్పుడు నీకు గౌరవం ఉంటుంది, లేదంటే నీచ నికృష్టంగా తిట్టుకునే పరిస్థితి వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి జిల్లా కోశాధికారి పాటిల్ నాగిరెడ్డి, మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, మాజీ కన్వీనర్ ఆలూరు చిక్కన్న, వాణిజ్య విభాగం అధ్యక్షులు ఆర్కే బద్రి, ఏపీ టీఎస్ విభాగ అధ్యక్షులు మారంపల్లి సీనా, ఉప కన్వీనర్లు వేమన్న కృష్ణారెడ్డి, ఎంపిటిసి గోపాల్, కోఆప్షన్ నెంబర్ సర్మాస్ హరి ప్రసాద్ రెడ్డి, లక్ష్మిరి నాగరాజు, ఆది సద్గురు, చంద్రశేఖర్ రెడ్డి, సుధా రెడ్డి, రామకృష్ణా, నేశేపేట రఘు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో ఎఫిటిఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మంచినీళ్ల చలివేంద్రం ఏర్పాటు చేసిన విషయం తెలిసినదే. ఎండలు ఎక్కువ దృష్టి, వారపు సంతకు వచ్చే వారికోసం ప్రతి గురువారం చల్లని మజ్జిగ అందించాలన్న భాగంగా గురువారం చలివేంద్ర వద్ద మజ్జిగ పంపిణి చేయడం చేశారు. ప్రతి గురువారం ఎఫిటిఫ్ కార్యకర్త మజ్జిగ పంపిణి అయ్యో ఖర్చు పెట్టానికి ముందుకు వచ్చారు. బ్యాంకు, ఇతర పనుల కోసం నిత్యం కుందుర్పికి వచ్చే ప్రజలకు ప్రతిరోజు మంచినీళ్లు తో పాటు ప్రతి గురువారం మజ్జిగ ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని ఏపీటీఎఫ్ సినియర్ నాయకులు బీసీ తిమ్మప్ప విశ్వేశ్వరప్రసాద్ అన్నారు. నేటి రోజు మజ్జిగ పంపిణి కార్యక్రమనికి సహకారం అందించిన ఉపాధ్యాయరాలు తలారి వరలక్ష్మిని ఏపీటిఎఫ్ జోనల్ కార్యదర్శి బొమ్మయ్య, ఈరప్ప, రామప్ప, అభినందించారు. ఉపాధ్యాయ సంఘము ఇలాంటి సమాజ సేవ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనలు అని కుందుర్పి ఏఎస్ఐ అన్నారు. అక్కడి వచ్చిన ప్రజలు కు మజ్జిగ ఇచ్చి పంపిణి చేసారు. నేటి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ ఇతర గ్రామ పెద్దలు ఏపీ టిఎఫ్ జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు ఈరప్ప పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ రామప్ప మండలం శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మంజునాథ్, రామకృష్ణ, రవికుమార్, వరలక్ష్మి, సునీత, ప్రియాంక, భాషీరా తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డేటా ఎంట్రీ ఆపరేటర్ కోసం లొల్లి

**సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మాటల యుద్ధం**

**ఘర్షణకు దారి తీసిన ఇద్దరు వైద్యుల వ్యవహారం**

**తీరు మారని వైద్యులు**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**వైద్యుల తీరుపై సర్వత్ర విమర్శలు**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో గురువారం ఓ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోసం ఇద్దరు వైద్య ఉన్నతాధికారులు ఘర్షణ పడిన సంఘటన చోటుచేసుకుంది. ఇటీవల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్య ఉన్నతాధికారులు మరియు ఉన్నతాధికారి వైద్యాధికారులు ఘర్షణ పడిన సంఘటన మరువకముందే సూపర్ స్పెషాలిటీలో అదే తరహాలో ఇద్దరు వైద్యాధికారులు మాటల యుద్ధం కొనసాగించారు. వైద్యుల తీరుపై ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తోపాటు సూపర్ స్పెషాలిటీ ల కూడా తీవ్రమైన అసంతృప్తి అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### మాటల యుద్ధానికి కారణం ఇదే...

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఫార్మసీ విభాగంలో విధులు నిర్వహించే ఓ డేటా ఎంట్రీ ఆపరేటర్ ఈ ఔషధీ వెబ్ సైట్ లో మొత్తం వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాల్సి ఉంది. అయితే ఆమెను ఇటీవల ఉన్నతాధికారులు తాము ఇక్కడ ఏదో వెలగబడతాన్నామని ఈ ఔషధీకి బదులుగా ఆమెను ఈ హాస్పిటల్కు పరిమితం చేశారు. దీంతో ఈ హాస్పిటల్ వ్యవహారం పూర్తిగా కొనసాగుతోంది. ఈ ఔషధీకి సంబంధించి ఎలాంటి డేటాను అందించకపోవడంతో అది పూర్తి వెనుకబాటుకు గురైంది. దీంతో ఆసుపత్రికి సంబంధించిన ఉన్నతాధికారి సంబంధిత హెచ్చరించింది దీంతో ఇద్దరు వైద్యాధికారుల మధ్య ఘర్షణ మాటల యుద్ధం చోటుచేసుకుంది.



**వారు అనుసరించిన తీరుతో తీవ్ర విమర్శలు**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత వారం వైద్యుల మధ్య జరిగిన మాటల యుద్ధం సూపర్ స్పెషాలిటీకి పాకింది. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని అనుసరిస్తున్నారు అంట ఆసుపత్రి వర్గాలు వైద్యుల తీరు పట్ల తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. వైద్యులకు వైద్యం అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ చోద్యం చూస్తున్నారు తప్ప వారిలో వారికి సఖ్యత లేక వారి వ్యవహారం రచ్చ చేస్తుందంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. వారి తీరు మారకపోవడంతో కనీసం ఇతరులతోనైనా విధులు నిర్వర్తించుకోవాలని ఇంగిత జ్ఞానం లేకుండా అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఉద్యోగుల ఎదుటనే నీచమైన మాటలతో యుద్ధాలకు దిగుతున్నారు. వారి తీరు పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారి

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దానికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరుగుతున్న దౌర్భాగ్యమైన వ్యవహారానికి సంబంధిత అధికారులు చోద్యం చూడడం తప్ప మరోది చేయడం లేదంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. వారి వ్యక్తిగత పనులలో వారు నిమగ్నమై ఆసుపత్రి వ్యవహారాలను పూర్తిగా గాలికి వదిలేసారని విమర్శిస్తున్నారు. ఆసుపత్రి పట్ల రవ్వంతైన వారికి బాధ్యత లేకపోవడంతోనే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని బహిరంగంగానే వైద్యులే విమర్శిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు సైతం వారి తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు. ఇప్పటికైనా తమ తీరును మార్చుకొని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.



## ఓ పిచ్చుకా.... నీ జాడెక్కడ

### ఘనంగా పిచుక్కల దినోత్సవం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని విలువల బడులో పిచ్చుకల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రంపల్లి, ఎనుముల దొడ్డి, కృష్ణాపురం, బెస్తరపల్లి, ఆపిలేపల్లి, మందలపల్లి, కెంచం పల్లి, కుందుర్పి, బండమీద పల్లి, మలయనూరు, అల్లాపురం, తమ్మయ్యదొడ్డి, మాయదారులపల్లి విలువలబడులలో "ప్రపంచ పిచ్చుకల దినోత్సవం" ఘనంగా జరుపుకున్నారు. మనుషులతో పాటు మన పరిసరాలలో నివసించదగిన పక్షులు జంతువులు అన్నీ కూడా అంతరించిపోయే పరిస్థితి ఏర్పడుతున్న ఈ పరిస్థితులలో మనిషి స్వార్థంతో జీవిస్తూ జీవవైవిధ్యాన్ని నాశనం చేస్తున్నాడు. మళ్లీ ఆ జీవవైవిధ్యం మనతో పాటు ఉండాలి అని అంటే మనం పక్షులను జంతువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని విలువల పడి విద్యార్థులు ఆయా గ్రామాలలో పిచ్చుకలకు తన ఇంటి ముందు స్కూళ్ల దగ్గర తన పరిసర ప్రాంతాలలో వాటికి గింజలు ఏర్పాటు చేసి వేసవి తాపంతో ఆహారం, నీళ్ళు దొరకక అల్లాడే పక్షులకు ఖాళీ ప్లాస్టిక్ సీసాలు కత్తిరించి గానీ, పాత ప్లేట్లలో గానీ గింజలు, నీటిని వుంచి వారి ఇళ్ల వద్ద వున్న చెట్లకు వేలాడదీశారు. ఈ కార్యక్రమంలో దిలీప్, కావ్య, నాగరాజు, ఆశ లక్ష్మి , అనిత, లీలావతి, హనుమంతు రాయుడు, గిరి ప్రసాద్, రఘు, లక్ష్మి, సౌమ్య, మరి స్వామి, మంజునాథ్, మల్లికార్జున పాల్గొన్నారు.

## భూముల గ్రౌండ్ వాల్యుయేషన్

### రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్



**కూడేరు మేజర్ న్యూస్:** కూడరు మండలం స్థానిక మండల పరిధిలోని జయపురం గ్రామ రెవెన్యూ నందు రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు గురువారం రోజున గ్రౌండవ్యాలిడేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటీవల గ్రౌండ్ ట్రూ తింగ్ కార్యక్రమలో ఆయా గ్రామం రైతులకు ఈ నోటీసు ఇచ్చి భూములు కొలవడం జరిగింది. తదుపరి కార్యక్రమములో భాగంగా ఆ గ్రామ రైతులకు గ్రౌండ వ్యాలిడెషన్ వివరాలను తెలియజేశారు. గ్రౌండ్ వ్యాలుడేషన్ లో రెవెన్యూ రికార్డులో ఉన్న వివరాల మేరకు తాజాగా రైతులు సాగు భూములు గట్ల మధ్య వ్యత్యాసం ఐదు సెంట్లు అటో ఇటో రైతులు ఒకరికి ఒకరు సమన్వయంతో రికార్డుల మేరకు సరిచూసుకోవాలని గ్రామాలలో రైతులు రీ సర్వే అధికారులకు సహకరించి భూమి గట్ల మధ్య వ్యత్యాసాన్ని సరిచూసుకోవాలని రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, మండల సర్వే అయేష సిద్ధికి, గ్రామ సర్వేయర్లు శివ , విలేజి రెవెన్యూ అధికారి గోపాల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత సీఎంని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

### నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ



**నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించిన సీఎం చంద్రబాబు**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు ముగింపు నేపథ్యంలో సీఎం ఛాంబర్ కు వెళ్లి ఆయన్ని కలిశారు. అర్బన్ నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. మొత్తం పరిస్థితుల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. అన్ని అంశాలను ఎమ్మెల్యే దగ్గుపాటి కూలంకశంగా వివరించారు. మరోవైపు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ముఖ్యంగా డంపింగ్ యార్డ్ తరలింపు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మరువ వంక ప్రొటెక్షన్ వాల్ తోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. అన్ని అంశాల మీద ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించేలా చూస్తామని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## దళితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



**అనంతపురం రూరల్ మెజర్ న్యూస్ :** పామిడి మండలం గులిమి కొండ్ల కొట్టాలు గ్రామపంచాయతీలోని ఇల్లు లేని ఎస్సీ కాలనీ వాసులకు మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సాధనసమితి( ఎమ్మార్పీఎస్ఎస్)అనంతపురం జిల్లా అధ్యక్షులు చలపతి, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ ,జనరల్ కార్యదర్శి లక్ష్మన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,జిల్లా కో ఆర్డినేటర్ వెంకటేష్, నాయకులుసురేష్ బాబు,గణేష్ లు గురువారం గుంతకల్లు ఆర్డీవో కు ఇంటి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పామిడి మండలం గులిమికొండ్ల కొట్టాల గ్రామంలో సర్వే నెంబర్ 54లో 80 సెంట్ల బయలు స్థలం భూమిలో, కొందరు అగ్రవర్ణ కులాల ప్రజలు అక్రమంగా ఇల్లు కట్టుకున్నారని, ప్రభుత్వం చెప్పిన విధంగా ఎస్సీ కాలనీవాసులకు మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు ఆర్డీవోను కోరారు.

## మామిడి దిగుబడిపై రైతులకు అవగాహన



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మామిడి పంటలపై పలువురు రైతులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించినట్లు హార్టికల్చర్ గౌసియా, కుసుమగిరి ఉత్పత్తిదారుల కంపెనీ డైరెక్టర్ డి ఎం నరసింహమూర్తిలు పేర్కొన్నారు. మండల పరిధిలోని శీగలపల్లి గ్రామంలో పలు వ్యవసాయ తోటలోని మామిడి పండ్లను పరిశీలించిన అధికారులు పంట అధిక దిగుబడి రావటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు చీడపీడల నివారణ కోసం రైతులు ఉపయోగించాల్సిన పిచికారిపై పలువురు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది రైతులు పాల్గొన్నారు.

## పప్పుశనగ రైతులు కొనుగోలు కేంద్రం వద్ద నమోదు చేసుకోండి



### క్వింటాల్ మద్దతు ధర రూ.5650లు

### వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** పప్పుశనగ రైతులు తమ పండించిన ధాన్యాన్ని దళారులకు ఇచ్చి మోసపోకుండా ప్రభుత్వమే రూ.5650లతో గోలు చేస్తుందని వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఏవో శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు తమ పండించిన పప్పు శనగ పంటను కొనుగోలు చేసేందుకు రైతు సేవా కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు రైతు సేవా కేంద్రాలలో మీ పట్టాదార పాస్ పుస్తకం ఆధార్ కార్డు మొబైల్ నెంబర్ ఇచ్చి పేరు నమోదు చేసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా రవి సీజన్లో 9461 హెక్టార్లో పప్పు సెనగ సాగు చేశారన్నారు. గడిచిన సీజన్లో పప్పు సెనగ పంట 4.5 క్వింటాళ్ల వచ్చిందని ప్రస్తుతం మార్కెట్ కన్నా ఎక్కువ ధర ఉన్నందున ప్రభుత్వం తరపున కొనుగోలు కేంద్రంలో పప్పుశనగ కొనుగోలు కేంద్రాలు త్వరలో ప్రారంభిస్తామని రైతులకు సూచించారు.

# అడుగడుగునా అన్నదానం

## - లక్షలాదిమందికి అన్నదానం చేసిన కదిరి పట్టణ వాసులు







కదిరి, మేజర్ న్యూస్: ఖాద్రి లక్ష్మి నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగగా.. గురువారం స్వామివారి బ్రహ్మరథోత్సవం జరిగింది. బ్రహ్మ రథోత్సవానికి రాష్ట్రంతో పాటు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి లక్షలాదిమంది భక్తులు స్వామివారి దర్శనం కోసం తరలివచ్చారు. స్వామి వారి భక్తులు ఆకలితో ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో కదిరి పట్టణంలోని దాతలు ముందుకు వచ్చారు. ప్రతి సంవత్సరం బ్రహ్మ రథోత్సవం రోజు లక్షలాదిమంది భక్తులకు ఉచితంగా అన్నదానం చేస్తూ కదిరి పేరును చాటుతున్నారు. గురువారం జరిగిన బ్రహ్మ రథోత్సవానికి లక్షలాదిమంది భక్తులు తరలిరాగా ఏ ఒక్కరు ఆకలితో ఇబ్బందులు పడకూడదు అన్న ఉద్దేశంతో కదిరిలో అన్నదానం కార్యక్రమాన్ని పేద ఎత్తున నిర్వహించారు. ముఖ్యంగా కదిరి పట్టణంలోని వేమారెడ్డి కూడలి, బైపాస్ రోడ్డు, మున్సిపల్ కార్యాలయం, హిందూపురం రోడ్డులో అన్నదాన కార్యక్ర మాన్ని పట్టణంలోని దాతలు నిర్వహిం చారు. భక్తులకు అన్నం, పప్పు, ఉప్మా, మజ్జిగ ,అరటిపండు, వాటర్ ప్యాకెట్లు అందజేశారు. ఒక వేమారెడ్డి సర్కిల్ ప్రాంతంలోని దాదాపు 20 కి పైగా షామియానాలు వేసి భక్తులకు అన్నదానం చేశారు. కదిరి అంటేనే అన్నదానం చేయడానికి మారు పేరుగా ఉందని.. కదిరి పేరును మరింత గా ఇమిడింపచేశారు. లక్ష్మి నరసింహ స్వామి నామంతో భక్తులకు అన్నదానం చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని స్వామి వారి ఆశీస్సులతోనే తాము తమ వృత్తి, వ్యాపారా లలో రాణిస్తున్నామని.. స్వామి వారి బ్రహ్మోత్సవం రోజు అన్నదానం చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని పలువురు అన్నదాన దాతలు తెలిపారు.

























## మహామనిషికి సాయి ట్రస్ట్ నివాళి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : యాడికి లో అతి సామాన్యమైన కుటుంబం లో పుట్టి పట్టుదలతో, క్రమశిక్షణతో అంచలంచెలుగా ఎదిగి మొదట గ్రూప్ 1 కు సెలెక్ట్ అనంతరం అనంతపురం జిల్లా నుండి ఐ.ఏ.ఎస్ సాధించిన మొదటి వ్యక్తి డా. శివ ప్రసాద్ (86) జాయింట్ కలెక్టర్ గా, జిల్లా కలెక్టర్ గా, బి.సి వెల్ఫేర్ కార్యదర్శి గా, ప్రభుత్వ కార్యదర్శి గా వివిధ హోదాలలో పని చేసి 2002 సంవత్సరం లో పదవి విరమణ చేసి సొంత జిల్లాపై మమకారంతో అనంతపురం లోని ఓబుల్ దేవ్ నగర్ లో స్థిర పడిన డా.శివ ప్రసాద్ హైదరాబాద్ లో గుండె పోటుతో మృతి చెందారు. వీరికి సాయి ట్రస్ట్ తరుపున నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ శివ ప్రసాద్ అనంతపురం జిల్లా కు ఎన్నో మంచి కార్యక్రమలు నిర్వహించారని ముఖ్యంగా బి.సి స్టడీ సర్కిల్ వీరి హయం లో అనంతపురం జిల్లా కు మంజూరు చేపించి ఎంతో మంది బి.సి విద్యార్థుల అభివృద్ధి కి కృషి చేసారు. సమాజసేవ చేయాలనే తపనతో పదవి విరమణ పొందిన తర్వాత 2008 నుండి సాయి ట్రస్ట్ గౌరవ సలహాదారుగా ఉంటూ అనేక సూచనలు సలహాలు చేసేవారని ముఖ్యంగా గతం లో జిల్లా న్యాయసేవాదికర సంస్థ అనుబందంగా సాయి ట్రస్ట్ నిర్వహించిన కుటుంబ సలహా కేంద్రం లో కౌన్సిలర్ గా ఉంటూ వ్యక్తిగతంగా మాస్టర్ అఫ్ లా పొందిగా వీరు ఎన్నో కేసు లు పరిష్కించారని వీరి నుంచి క్రమశిక్షణ సమయపాలనా, కార్యక్రమాలలో పారదర్శకత, జవాబుదారి తనంతో పనిచేయడం, ఎన్నో విషయాలను వీరి నుండి తీలుసుకున్నామని ఇటువంటి మహోన్నత వ్యక్తి ని కోల్పోవడం సాయి ట్రస్ట్ కు తీరని లోటు అని అన్నారు.

## రైలు కింద పడి యువకుడు మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు ఢీకొని నగరంలోని అశోక్ నగర్ కు చెందిన తరుణ్ కుమార్ అనే యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఎంబీఏ అసంపూర్తి చేసిన అతను చెడు వ్యసనాలకు బానిసై తన తండ్రితో బుధవారం రాత్రి ఘర్షణ పడ్డాడు. దీంతో అతను ఇంటి నుండి వెళ్లిపో అని చెప్పినందుకు తీవ్ర మనస్తాపం చెంది నగర శివారులోని ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే ఎస్సై వెంకటేష్ తెలిపారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజనం ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనక సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## రైలు కింద పడి వృద్ధుడు మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని పిటిసి క్రీడ మైదానం సమీపంలో రైలు కిందపడి గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. రైలు కిందపడి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న స్థానికులు సమాచారాన్ని రైల్వే పోలీసులకు అందించారు. దీంతో చనిపోయిన స్థలానికి చేరుకున్న రైల్వే ఎస్సై వెంకటేష్ మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చరీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న.

## ప్రభుత్వ భూమి పరిశీలించాలని ఫిర్యాదు

రొద్దం, మేజర్ న్యూస్ : రొద్దం పట్టణం సమీపంలోని ప్రభుత్వ భూమిని(ఉప్పగడ్డలు) అధికారులు పరిశీలించాలని తెలుగుదేశం బిజెపి కార్యకర్తలు, ప్రజలు స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఒక వర్గం వారు కంచి వేయడానికి ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వ అధికారులు వెంటనే పరిశీలించి వారికి కేటాయించిన స్థలాన్ని మాత్రమే వారు కంచి వేయాలని మిగిలిన భూమిని ప్రజా అవసరాలకు ఉపయోగించాలని అధికారులకు, పోలీసులకు తెలిపారు.



# పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడి తగ్గించండి

### – పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఓఎస్డికి విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్యదర్శుల పై సర్వేలు, పన్నుల వసూలు, పంచాయితీ అభివృద్ధి పనులతో అధిక పని భారం పడంతో తీవ్రమైన మానసిక వేదనకు గురవుతున్నారని, పని భారాన్ని తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో వర్ల శంకర్ ఆధ్వర్యంలో గురువారం అమరావతిలోని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఓఎస్ డి వెంకట కృష్ణ ను గురువారం ఆయన ఛాంబర్ లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వర్ల శంకర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు తమ గ్రామ పంచాయతీలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు సచివాలయ సిబ్బంది తో పనుల పర్యవేక్షణ తో తీవ్ర ఒత్తిడి గురవుతున్నారని ఓ ఎస్ డి కి వివరించారు. ఇవి కాక కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల అన్ని రకాల సర్వేలు, ఇంటి పన్నుల వసూళ్ళు తదితర పనులతో పంచాయతీ కార్యదర్శులు తీరిక లేక సెలవు రోజుల్లో కూడా పని చేయాల్సి వస్తుందని ఓ ఎస్ డి కు వివరించారు. గ్రామ పంచాయతీ గ్రేడ్ ల కుదింపు తదితర విషయాలు పైన ఓ యస్డి దృష్టికి పంచాయతీ కార్యదర్శుల సమైక్య నాయకులు వివరించారు. వీటిపై ఓ ఎస్ డి స్పందిస్తూ గ్రేడ్ల కుదింపి విషయము త్వరలోనే కార్యదర్శులకు మంచి శుభవార్త వస్తుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శులు సమాఖ్య రాష్ట్ర సభ్యులు నెల్లూరు జిల్లా నుంచి లెనిన్,శ్రీనివాస్, మల్లికార్జున, నరేంద్ర, అల్లూరి సీతారామ జిల్లా నుంచి బాబు రావు,తూర్పు గోదావరి జిల్లా నుంచి మొహిద్దీన్, కృష్ణ జిల్లా నుంచి సాయి రామ్, కొండలు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు సిబ్బందిపై కక్షసాధింపులు... ఉన్నపళంగా తొలగింపు



గోరంట్ల, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగులపై సిబ్బందిపై ఎలాంటి కక్షసాధింపులు ఉండవని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇవ్వగా, ఎన్నికల తర్వాత చెప్పినా మాటకు విరుద్ధంగా గోరంట్ల వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది మరియు యనిమేటర్లుపై కొందరు నాయకులు ఓ ప్రజాప్రతినిధి పేరు చెప్పుకుంటు యదేచ్ఛంగా కక్షసాధింపుల పునుకుని ఒక్కసారిగా మండల వ్యాప్తంగా పనిచేస్తున్న అనేక మంది యనిమేటర్లను ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా తీయించడం జరిగింది. మరోపక్క యనిమేటర్లకు గత 6నెలలుగా పేడింగ్ లో ఉన్న జీతాలు రాకుండానే ఉన్నపళంగా పనిచేస్తున్న యనిమేటర్లను తొలగించి వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేసి వెలుగులో యనిమేటర్ల కుటుంబాల్లో చీకటిని నింపారు. ఈ యనిమేటర్లను ఉన్నపళంగా తొలగింపులో ప్రధాన భూమిక వెలుగులో పనిచేస్తున్న ఒకరిద్దరూ సిసి లు కీలకపాత్ర పోషించినట్లు యనిమేటర్లు ఆరోపిస్తున్నారు. దీంతో స్థానిక వెలుగు కార్యాలయంలో నిత్యమూ వివాదాలకు నిలయంగా మారి పోలీస్ కేసులు పెట్టుకునే వరకు వెళ్ళింది. ఇదిలా ఉంటే స్థానిక వెలుగు కార్యాలయంలో గత 20 ఏళ్ళు నుండి వెలుగులో అకౌంటెండ్ గా పనిచేస్తున్న కృష్ణవేణి అనే మహిళ చిరుద్యోగిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నపళంగా తొలగించేందు రంగం సిద్ధం చేసి గురువారం నాడు స్థానిక వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశం ఏర్పాటు చేసి కృష్ణ వేణి తిలగించాలని సభ్యులు ఆమోదం లేకుండానే సమైక్యలో తీర్మానం ఎలా చేస్తారు అంటూ కృష్ణవేణి సమావేశంలో సంబంధించిన వెలుగు సిబ్బందిని సమాఖ్య నాయకురాలను నిలదీశారు. దీంతో సమావేశం కోరం లేదని వాయిదా వేశారు.

## ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానంపై ఎంఈఎఫ్ హర్షం

### – మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలోను, శాసనమండలిలోనూ ఏకగ్రీవ తీర్మానం చేయడం పై (ఎం ఈ ఎఫ్) మాదిగ ఉద్యోగుల సమాఖ్య నేతలు హర్షం వ్యక్తం చేశారు. గురు వారం నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్ల పోరాడి సాధించిన మందకృష్ణ మాదిగ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాదిగ దండాలు ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళి అర్పించారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వచ్చే విధంగా కేంద్రం తరపున అఫిడవిట్ దాఖలు చేసి సహకరించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ కి, అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని ఎస్సీ ఉప కులాల జనాభా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను రాష్ట్ర యూనిట్ గా వర్గీకరించడంతో ఎస్సీ – ఏ గ్రూపుకు 1 శాతం, ఎస్సీ – బి గ్రూపుకు 6.5 శాతం, ఎస్సీ – సి గ్రూపుకు 7.5 శాతం ప్రకారంగా అవకాశాలు వస్తాయని. ఈ మేరకు ఎస్సీల్లోని అన్ని ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో 2026 జనాభా లెక్కల ఆధారంగా జిల్లా యూనిట్ వర్గీకరణ కూడా చేస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించడం పై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బందారు శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లప్ప గారి గంగాధర్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బందారు కదిరప్ప, ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంతరావు, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బందారు చంద్రశేఖర్ , ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ఎం ఈ ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.గంగాధర్, వీరయ్య, శంకరనారాయణ, ఎంఎస్ నాయకులు నాగేంద్ర, సోములదొడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ కింద పడి మరో డ్రైవర్ మృతి



గోరంట్ల, మేజర్ న్యూస్ : రోడ్డు విస్తరణ పనుల కోసం వచ్చి ఉత్తరప్రదేశ్ కు చెందిన టిప్పర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన గోరంట్ల మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోరంట్ల మండలంలోని కాగానిపల్లి వద్ద ఆరు వరుసల రహదారి విస్తరణ పనులలో భాగంగా పనుల కోసం వచ్చిన టిప్పర్ డ్రైవర్ నందలాల్ కుమార్ (36) అను కూలి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు సగపాటి గ్రామం, మహమ్మదాబాద్ తాలూకా, ఘాజీపూర్ జిల్లా ఉత్తరప్రదేశ్ కు చెందిన వ్యక్తిగా తెలిపారు. అయితే కొంతకాలంగా రోడ్డు విస్తరణ పనులలో భాగంగా టిప్పర్ డ్రైవర్ గా పనిచేస్తున్నట్టు వెల్లడించారు. కంపెనీ ప్రతినిధుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ఆధారాలు లేని రాతగాడిపై చర్యలు తీసుకోవాలి

### – అర్బన్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన వైసీపీ నాయకులు

రాయదుర్గం, మేజర్ న్యూస్: ఎలాంటి ఆధారాలు లేకుండా గత మూడు రోజుల నుండి వైసీపీ నాయకుల పై ఆధారాలు లేకుండా పిచ్చి రాతలు రాస్తున్న అనామకుడిపై చర్యలు తీసుకోవాలని వైసీపీకి చెందిన నాయకులు గురువారం అర్బన్ స్టేషన్లో పోలీసులకు పిర్యాదు చేశారు. ముక్కూ మొహం తెలియని ఓ అనామకుడు సాయంకాలం ప్రెస్ పేరుతో వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డితో పాటు మా మనోభావాలు దెబ్బతినేలా రాస్తూ ఎడిట్ చేసి గ్రూపుల్లో షేర్ చేస్తున్నాడని , ఆ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ అని వస్తోందని వారు తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అర్థరహిత ఆరోపణలు చేస్తూ సోషియల్ మీడియాలో పోస్టులు చేస్తున్న అతడిపై చర్యలు తీసుకోవాలంటూ పిర్యాదు చేసినట్లు తెలిపారు. పిర్యాదు చేసిన వారిలో పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, రాయదుర్గం మండల కన్వీనర్ రామాంజినేయులు, డి.హీరేహాళ్ మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు మురళి మోహన్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ నాగలాపురం అంజిరెడ్డి, లీగల్ సెల్ అడ్వొకేట్ జి.వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకించాలి

### – ముస్లిం ఐక్యవేదిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షుడు వసీం బేగ్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం వక్ఫు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ తీర్మానం చేశారు అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు చంద్రబాబు నాయుడు కూడా అసెంబ్లీలో బిల్లును వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలి-వసీమ్ బేగ్ ముస్లిం ఐక్యవేదిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు డిమాండ్ చేశారు. మడకశిర పట్టణంలో ముస్లిం ఐక్యవేదిక నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఏదైతే జేపీసీ కమిటీ ఆమోదించిన వక్ఫుసవరణబిల్లును కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తూ తీర్మానించింది. అదే విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు చంద్రబాబు నాయుడు కూడా అసెంబ్లీలో బిల్లును వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని కోరారు. ఈ బిల్లును కనుక మీ ప్రభుత్వం వ్యతిరికిస్తే యావత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముస్లిం మైనారిటీ ప్రజానీకం మీకు ఋణపడి ఉంటుందన్నారు. అదేవిధంగా ఈ బిల్లు కేవలం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల చేతుల్లోనే ఉంది అని దయచేసి ఈ యొక్క వక్ఫుసవరణబిల్లును రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని ముస్లిం మైనారిటీల తరపున కోరుతున్నామన్నారు. లేని పక్షంలో ఈ బిల్లును కనుక ఆమోదం అయితే ముస్లిం మైనారిటీలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తెలిపారు.

## అంగనవాడి టీచర్లకు 3 రోజుల శిక్షణ తరగతులు

### – ఐసిడిసి సిడిపిఓ. శ్రీదేవి

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలము లోని జల్లిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిడిపిఓ బీఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు 3 రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా సిడిపిఓ శ్రీదేవి మాట్లాడుతూ.. ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ తరగతులు ప్రభుత్వము ఆదేశాల మేరకు నవచేతన, ఆధార్ శీలా పోషణ బీ పడాయిబి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూడేరు మండలంలో 48 మంది అంగన్వాడి కార్యకర్తలకు జల్లి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ట్రైనింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయసు చిన్నారుల అభివృద్ధిని నిర్ధారించడానికి నూతన విద్యా విధానం ద్వారా చిన్నారులకు ఆట పాటలతో విద్య నేర్పే విధానం పైన శ్యామ్ ,మ్యామ్ పిల్లల గ్రోత్ పైన సూక్ష్మ పోషక లోపాలు ,పోషణ ట్రాకర్, ఫీడింగ్ పద్ధతుల గురించి మానసిక ఆరోగ్య స్థితిగతులపై మెరుగుపరచుటపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో సిడిపిఓ శ్రీదేవి, అసిస్టెంట్ సిడిపిఓ ఎల్లమ్మ, సూపర్వైజర్ రాజేశ్వరి. మండల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# 22,23 తేదీల్లో ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా కార్యశాలను జయప్రదం చేయండి

### – జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కార్మిక, ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ నిర్మించుకోవడానికి ఈ కార్యశాల ఉపయోగపడుతుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి తెలిపారు. గురువారం నగరంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజారెడ్డి మాట్లాడుతూ ఈనెల 22,23 తేదీలలో అనంతపురం రూరల్ మండలం, మన్నీల గ్రామం దగ్గర ఉన్న శ్రీకృష్ణ గార్డెన్స్ లో నిర్వహించబోతున్న ఏఐటీయూసీ అనంతపురం ఉమ్మడి జిల్లా కార్యశాలను 22 న ఉదయం 10 గంటలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చలసాని వెంకట రామారావు, సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి జాఫర్, సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, మల్లికార్జున పాల్గొంటారన్నారని తెలిపారు. ఈ తరగతులలో ప్రభుత్వ



,ప్రవేట్ రంగాల ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి ఎఐటియుసి భవిష్యత్తు కార్యచరణ నిర్ణయిస్తామని అన్నారు. కార్మికులు,ఉద్యోగులు పెద్ద ఎత్తున ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కృష్ణుడు, నగర అధ్యక్షులు చిరంజీవి, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి వెంకటేష్, ఆటో యూనియన్ నగర అధ్యక్షులు దుర్గాప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి నాగేంద్ర పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉపాధి హామీలో రాష్ట్ర మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ పనులు కల్పించి వలసలు ఆపాలని ,పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ ఏ పి ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ ను గురువారం అమరావతిలో కలిసిన ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జల్లి విల్సన్, రాష్ట్ర అధ్యక్షులు సి. హెచ్ కోటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి బి. కేశవరెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించి వలసలు నివారించి వ్యవసాయానికి అనుసంధించరాలన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలన్నారు. పథకంలో నిధులు పక్కదారి పట్టించరాదని పేర్కొన్నారు. కూలీల భద్రత కోసమే వచ్చిన ఈ పథకంలోని నిధులన్ని వారికే కేటాయించాలని, కూలీల సంఖ్య ప్రకారం నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి రాబట్టాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో వాటా ఉండాలన్నారు. కుటుంబ జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా ప్రతి వయోజనుడికి విడిగా జాబ్ కార్డు ఇవ్వాలన్నారు. పని అడిగిన వారికి 200 రోజులు పనిదినాలు కల్పించాలి. రోజు కూలి రూ. 700 ఇవ్వాలని, ప్రతి గ్రూపుకు పని కల్పించాలన్నారు.ఉపాధి హామీలో యంత్రాలను, కాంట్రాక్టర్లను నిషేధించాలని, వంద రోజులు పని పూర్తి చేసుకున్న ప్రతి ఉపాధి కూలీకి పథకంలో చూపెట్టిన విధంగా పనిముట్లు అందజేయాలన్నారు. పని ప్రదేశాలలో టెంట్లు,



మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలాన్నారు.

ఉపాధి హామీలో పని చేసే క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ పక్షపాతాలు చూపకుండా, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ పక్కాగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీలో రాష్ట్ర మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి అందులో వ్యవసాయ కార్మిక, స్వచ్ఛంద సేవా సంస్థలు, పథకం అమలుకు కృషిచేస్తున్న ప్రతినిధులను చేర్చాలన్నారు. ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మొత్తానికి అదనంగా మన రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత మొత్తాన్ని కలిపి ఉపాధి కూలీకి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు ఇతరులు పాల్గొన్నారు.

## సమాజ శాస్త్రంలో జి.హేమలతకు డాక్టరేట్ ప్రదానం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సమాజ శాస్త్ర సహాయాచార్యులు డాక్టర్.చాగంటి రామిరెడ్డి పర్యవేక్షణలో పి.హెచ్.డి పూర్తి చేసినందుకు గాను అనంతపురము ప్రభుత్వ నర్సింగ్ కళాశాల లెక్చరర్ జి. హేమలత కు పి.హెచ్.డి డాక్టరేట్ ను ప్రదానం చేశారు. ఈమె అనంతపురము జిల్లాలో వృద్ధ మహిళల జీవన ప్రమాణాలు – సవాళ్లు" అనే అంశం మీద పరిశోధనలు చేశారు. వృద్ధ మహిళల జీవన ప్రమాణాలు పెంచడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధ మహిళల కోసం ప్రత్యేకంగా మరిన్ని పథకాలు ప్రవేశ పెడితే వృద్ధ మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తన పరిశోధన ద్వారా ఈమె తెలియజేశారు. జి.హేమలతకు పి.హెచ్.డి డాక్టరేట్ రావడం పట్ల విభాగాధిపతి , డైరెక్టర్ డైరెక్టరేట్ ఆఫ్ ఎవాల్యూయేసన్స్ ఆచార్య జి.వి.రమణ తోటి పరిశోధకులు, మిత్రులు అభినందనలు తెలియ జేశారు.

## పూర్వ విద్యార్థులచే మజ్జిగ పాకెట్లు పంపిణీ

గోరంట్ల, మేజర్ న్యూస్ : కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989 - 90 సంవత్సరంలో చదివిన బ్యాచ్ పూర్వ విద్యార్థులు కదిరి బ్రహ్మోత్సవాలకు వెళ్లే భక్తులతో పాటు స్థానిక ప్రజలకు మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశారు. ప్రతి ఏటా లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు 1989 - 90 బ్యాచ్ చలివేంద్రం మజ్జిగ పాకెట్లు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో చింతకాయల వెంకటేష్, ముద్దుల వెంకట రాముడు, ఆనంద్ వాటర్ బాలాజీ, కరెంట్ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎంజెపి గురుకులాల్లో ఐదో తరగతికి దరఖాస్తు చేసుకోండి..

రామగిరి మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టబడిన మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి అని పేరూరు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఐదవ తరగతి ఆన్లైన్ దరఖాస్తు చివరి తేదీ ఈ నెల 25 వరకు మాత్రమే ఉందని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రవేశ పరీక్ష 27వ తేదీన నిర్వహించబడుతుందని ఆయన తెలియజేశారు.

## ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య

గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బుదిలిలో ఉరి వేసుకుని యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. సిఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు బూదిలి ఏస్సి కాలనీకి చెందిన నారాయణమ్మ, నరసింహప్పలు బ్రతుకు తెరువు కోసం బెంగుళూరులో కాపురం వుంటున్నారు. అయితే వారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు%అ% పెద్ద కుమార్తె విమల (24) వారి మేనమామ, మేనత్త లు అయిన కిష్టప్ప నాగలక్ష్మమ్మ లకు పిల్లలు లేకపోవడంతో వారు వారి ఇంటిలోనే పెట్టుకున్నారు. గోరంట్ల పట్టణంలోని ఎంఆర్సి ఆవరణంలోని ప్రభుత్వ పాఠశాలలో గల అంధ ఉపాధ్యాయురాలు నిర్మల వద్ద సహాయకురాలిగా పనిచేస్తూ ప్రతి రోజు పాఠశాలకు వెళ్లి వస్తోంది. అయితే రెండు రోజులుగా ఆరోగ్యం బాగాలేదని పాఠశాలకు రావడం లేదని తెలిపారు. అయితే ఆమె ఉంటున్న మేనమామ ఇంటి నుండి వారి సొంత ఇంటికి వెళ్లి చీరతో ఉరి వేసుకొని వేలాడుతుండగా చుట్టుపక్కల వరకు గమనించి వెంటనే గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యాధికారి వినోద్ కుమార్ నిర్ధారించారు. ఈ సంఘటనతో యువతిని పెంచుకుంటున్న కిష్టప్ప, నాగలక్ష్మమ్మ లు ఆసుపత్రిలో బోరున విలపించారు. అనంతరం తల్లిదండ్రులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనతో బూదిలిలో విషాదం నెలకొంది.

## బోగస్ పట్టాలపై విచారణ జరిపించాలి

**- బాధ్యులపై 420 కేసులు నమోదు చెయ్యాలి**

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు**



ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని చెన్నకేశవపురం సెంటర్ వద్ద ప్లంబర్ అసోసియేషన్ ముసుగులో కొందరు వ్యక్తులు బోగస్ పట్టాలు సృష్టించి స్థలాలు కాల్ చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ధర్మవరం తాసిల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. డిప్యూటీ తాసిల్దారు ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ముసుగు మధు మాట్లాడుతూ సర్వేనెంబర్ 650-2 ప్లంబర్స్ కార్మికులు న్యాయం చేయాలి, అని ఎవరైతే అనర్హులు దొంగ పట్టాలు చేయించు కున్నారో వారి పట్టాలు తొలగించి అర్హులైన ప్లంబర్ కార్మికుల కు న్యాయం చెయ్యక పోతే సోమవారం 24 వ తేది న భూ ఆక్రమణ జరిగిన స్థలం లో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలా లక్ష్మీనారాయణ,ప్లంబర్ అసోసియేషన్ నాయకులు అధ్యక్షులు రాజు కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు తాజ్ చిన్న పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలి

**– ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్**



హిందూపురం మేజర్ న్యూస్:- ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ సంస్థల పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ హిందూపురం లో ఉన్నటువంటి కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యలు వారు ప్రభుత్వా నిబంధనలకు వ్యతిరేకంగా విద్యాసంస్థలు నడుపుతూ పదోతరగతి పరీక్షలు అవ్వక ముందే ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు చేస్తున్నారని మండి పడ్డారు. విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేయడమే యాజమాన్యం వారి లక్ష్యం, అదేవిధంగా తల్లిదండ్రులు కూడా ఆలోచించి తమ పిల్లలను కార్పొరేట్ విద్యాసంస్థల్లో అడ్మిషన్ తీసుకునే ముందు ఆలోచించి ముందుకు వెళ్లాలని. ఎవరైనా ముందస్తు ప్రచారాలు అడ్మిషన్ చేస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నటువంటి కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలను మూసివేయాలని మండల విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు.

## దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

**– యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు పదవ తరగతి స్పాట్ వాల్యూషన్లో మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు సెట్టిపి జయచంద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 3న నిర్వహించబోయే పదవ తరగతి స్పాట్ వేల్యూషన్ సంబంధించి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఫిజికల్లీ ఛాలెంజ్డ్, విజువల్లీ ఛాలెంజ్డ్, ఉపాధ్యాయులకు, 58 సంవత్సరాలు నిండినవారు, మానసిక రుగ్మత (మెంటలీ రిటర్టెడ్) పిల్లలు ఉన్నా వారికి, వ్యక్తిగత లెటర్లు తీసుకొని ముందుగానే వారి కోరిక మేరకు స్పాట్ నుండి మినహాయింపు ఇవ్వాలని వారు తెలిపారు. యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖాధికారి కిష్టప్ప, ధర్మవరం ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఎస్ జి టి లకు లకు స్పెషల్ అసిస్టెంట్ డ్యూటీలు 25 సంవత్సరాలు సర్వీస్ నిండి, 50 ఏళ్లు పైబడి ఎస్జీటీలుగానే పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులకు స్పెషల్ అసిస్టెంట్ డ్యూటీలు నుండి మినహాయింపు ఇవ్వాలని, అలాగే ఏలూరు చుట్టుపక్కల మండలాలకు సమాన ప్రాతినిధ్యంలో డ్యూటీలు వేయాలని, జిల్లా నుండి దూర ప్రాంతంలో ఉన్న మండలాలకు ఎక్కువ దూరం వెళ్తున్న ఉపాధ్యాయులు వారి కోరిక మేరకు డ్యూటీలు వారి విల్లింగ్ తీసుకొన్న తర్వాతనే వేయాలని అధికారులను కోరడం జరిగిందన్నారు. అదేవిధంగా 2018 డీఎస్సీ ఉపాధ్యాయులకు స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారు ఇచ్చిన ఆదేశాలు అనుసరించి కాకుండా జిల్లాలో వివిధ మండలాల్లో వివిధ విధాలుగా జాయినింగ్ తేదీని వేయడం జరిగింది అని తెలిపారు. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారి ఆదేశాల ప్రకారం 2018 డీఎస్సీ వారి జాయినింగ్ తేదీ సెప్టెంబర్ 28, 2020 పైన విధుల్లో చేర్చుకోవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. కానీ ఉమ్మడి జిల్లాలోని ఇతర మండలాల్లో సెప్టెంబర్ 26, 27 గా జాయిన్ తేదీలు వేయడం జరిగింది అని, కానీ రొల్ల, ఆగలి, మడకశిర, గుడిబండ మండలాలలో జాయినింగ్ తేదీని సెప్టెంబర్ 28, 2020 గా వేయడం జరిగింది అన్నారు. దీనివలన ఆ నాలుగు మండలాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు నష్టపోవడం జరుగుతుంది అని తెలిపారు. కావున వారికి న్యాయం చేయగలరని కోరారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2008 డీఎస్సీ వారికి కూడా ఇలాంటి జాయినింగ్ తేదీ సమస్యను ఆ జిల్లా డీఈవో దృష్టికి తీసుకువెళ్లగా వారు, ఆ విషయంపై విచారణ జరిపి 2008 డీఎస్సీ లో సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులు అందరికీ ఒకే జాయిన్ వేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు రామకృష్ణ నాయక్, ఆంజనేయులు, లక్ష్మయ్య, రాంప్రసాద్, మల్లేష్, అమర్నాథ్ రెడ్డి, రామాంజినేయులు, చంద్రశేఖర్, సురేష్, శివారెడ్డి, పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానంపై సంబరాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా రాష్ట్ర అసెంబ్లీలో గురువారం ఏకగ్రీవ తీర్మానం పై గురువారం అనంతపురం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ చిత్రపటానికి పాలభిషేకం చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల కాలం నుండి అలుపెరుగని పోరాటాలు చేస్తూ విజయమే అంతిమ లక్ష్యంగా పోరాడుతూ ఏ బి సి విజయం సాధించిన ఏకైక వ్యక్తి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయడం పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి, ఉరవకొండ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ కు కూటమి ప్రభుత్వంలో పని చేస్తున్న దళిత ఎమ్మెల్యేలు దళిత మంత్రులు ప్రజాప్రతినిధులందరికీ పేరుపేరునా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు డాక్టర్ సామ్రాట్ మధు, పూజమధు ,ఎమ్మార్పీఎస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు జగ్గుల స్వతంత్ర కుమారి, జిల్లా ప్రధానకార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు, విహెచ్పీఎస్ నగర అధ్యక్షులు నాగరాజుతో పాటు వికలాంగులు భారీగా పాల్గొన్నారు.

## అయోడిన్ ఉప్పు వాడకంతో ఎన్నో ప్రయోజనాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో ఐటీసీ సహకారం తో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం లో భాగంగా పోషణ మేళా కార్యక్రమాన్ని గురువారం అనంతపురం రూరల్ పూలకుంట గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ కృష్ణ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్ వైజర్, లీలావతి ఐజీడి జిల్లా కోఆర్డినేటర్ శ్రీ. ఎం. ధరగయ్య , విలేజ్ సెక్రెటరీ రాజేశ్వరి, ఏఎన్ఎం కాంతమ్మ, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, ఆశా, గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు. జిల్లా కోఆర్డినేటర్ . ఎం. ధరగయ్య మాట్లాడుతూ ఈ పోషణ మేళా కార్యక్రమం 12 గ్రామాలలో ఈనెల 12 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు జరుపుతున్నామని తెలిపారు. ఈ పోషణ మేళాలో 314 మంది పురుషులు, మహిళలు పిల్లలు పాల్గొని, ఎత్తు, బరువు కొలతలు చూసుకున్నారని తెలిపారు. మరి కొన్ని ఆటలు గేమ్స్ ద్వారా బహుమతులు పొందారని,పోష్టిక ఆహారం గురించి క్విజ్ పోటీలు నిర్వహించామని తెలిపారు. గెలిసినవరికి ప్రైజెస్, న్యూట్రిషన్ కిడ్స్ పంపిణీ చేశామని, 5 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సూక్ష్మ పోష్టిక ఆహారం పై, అయోడిన్ లోపం వలన కల్గు అనారోగ్య ల గురించి అవగాహన కల్పించారు. స్థూల పౌష్టికాహారం ఆహారం, సూక్ష్మ పోస్టిక ఆహారం ఆవశ్యకత గురించి వివరించారు. అయోడిన్ ఉప్పు వాడితే గర్భిణీ స్త్రీ లు, భలింతాలు, పిల్లలు ఆరోగ్యాంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడ సిబ్బంది సుదర్శన్ రెడ్డి, మహమ్మద్, పోతులయ్య, రహేన, రమణమ్మ పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**– ఎంపీడీఓ భాస్కర్**

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం సోదనపల్లి గ్రామ సచివాలయ గ్రామ సర్వేయర్ యస్. శివానంద విధులకు గైర్హాజర్ అయినందుకు సంబంధిత పంచాయతి కార్యదర్శి వారు జారీ చేసిన నోటీష్ కు సంజాయిషీ ఇవ్వనందున షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలియజేశారు. అధికారులు ఆకస్మిక తనిఖీలో హాజరు పుస్తకంలో గుర్తించినట్లు తెలియజేశారు. గతంలో జారీ చేసిన మెమోకు సంజాయిషీ ఇవ్వనందున విధుల పట్ల వున్న అశ్రద్ధ, నిర్లక్ష్యం వైఖరి వలన క్రమశిక్షణ చర్యలకు పై అధికారులకు సిపారసు చేసినట్లు తెలియజేశారు. శింగనమల మండలం వెస్ట్ నరసాపురం సచివాలయ గ్రామ సర్వేయర్ డి.వాణి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక చేపట్టిన పీ4 వర్క్ ఫ్రమ్ హొమ్ చిల్డ్రన్ వితౌట్ ఆధార్ సర్వే చేయుటలో భాగంగా తాఖీదు జారీ చేసినట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలియజేశారు. ఆధార్ అప్డేట్ ఈకేవైసి సర్వే చేయుటలో విధుల పట్ల అశ్రద్ధ, నిర్లక్ష్యం వహించడం వలన క్రమశిక్షణ చర్యల పై ఉన్నతాధికారులకు సిపారసు చేసినట్లు తెలియజేశారు.



## అంగన్వాడీలకు శిక్షణ కార్యక్రమాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలోని అంగన్వాడీ కార్యకర్తలకు గురువారం మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ ఈవో నాగమణి ప్రారంభించారు. అంగన్వాడీ కార్యకర్తలకు పోషన్ భీ పడాయి భీ శిక్షణ తరగతులను నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలలో అనుసరించాల్సిన అనేక అంశాల గురించి ఆమె నిషితంగా వివరించారు. విద్య అందించే క్రమంలో విద్యార్థులను ఏ విధంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ఈ ప్రత్యేక శిక్షణా తరగతులు ఎంతగానో దోహదపడతాయని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లలితమ్మ, సూపర్వైజర్లు విష్ణువర్ధిని, కొండమ్మ, అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీడ్కో గృహాలను పరిశీలించిన సిపిఎం నాయకులు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణ పరిధిలోని ఎల్ 4 కాలనీ సమీపంలో ప్రభుత్వం నిర్మించిన అపార్ట్మెంట్ లను గురువారం సి పి ఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, ఆలకుంట మారుతీ, టీ అయూబ్ ఖాన్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 సంవత్సరము అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేసి ఈ గృహాల నిర్మాణం చేపట్టారని, ఆ తరువాత 2019 నుండి 2024 వరకు అధికారం లో వున్న వైసీపీ ప్రభుత్వం కూడా ఈ గృహాలని పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయలేదన్నారు. ఇప్పుడు ఏర్పాటు అయిన కూటమి ప్రభుత్వము, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరు కూడా ఇప్పటికి ఇక్కడ కన్నెత్తి చూడలేదన్నారు. టీడ్కో గృహాల నిర్మాణం చేపట్టి దాదాపు ఎనిమిది సంవత్సరాల కాలం పూర్తి కావస్తున్న, ఇప్పటికీ మూడు సార్లు ప్రభుత్వాలు మారిన, ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే, క్యాబినెట్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అయినప్పటికీ, పూర్తి కాకుండా అసంపూర్తిగా ఉన్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సముదాయలను ఇప్పటికైనా పేదలకి అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ పనులు ప్రారంభం చేసినప్పటి నుండి ఇప్పుడుకి ముగ్గురు ముఖ్యమంత్రులు మారినరాని, అదే విదంగా కాంట్రాక్టర్ లు కూడా ముగ్గురు మారటం జరిగినదని తెలిపారు. ఇక్కడ కనీస సౌకర్యాలు అయిన విద్యుత్, రోడ్డు, డ్రైనేజీ పనులు వంటివి తలుచుకుంటే ఇంకా చాలా దారుణంగా ఉన్నాయని, అంతే కాకుండా పనులకు వాడిన సామాగ్రి నాసిరకమైనది వినియోగించారని, ఇక్కడ పనులను పరిశీలించడం



వలన మేము ప్రత్యక్షంగా చూసామన్నారని తెలిపారు. లబ్ధిదారులకు గృహాలని అందజేయకనే గోడలు కి పగుళ్ళు వచ్చాయని, వీటిలో పేదల నివాసం సాధ్యం కాదని స్పష్టం చేశారు. సమీపంలో వున్న ఎల్ 4, ఎల్ 3, కాలనీలలో కూడా ప్రజలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న మంచినీరు, వీధి లైట్లు, డ్రైనేజీ కాలువలు, కుక్కల బెడద కూడా అధికంగా ఉందని స్థానికులు నాయకులు కి తెలిపారు. ఇన్ని సమస్యలకి నిలయంగా వున్న ఈ ప్రాంతాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పర్యటిస్తే ప్రజా సమస్యలు తెలుస్తాయన్నారు. ప్రజా సమస్యలపై ఈ నెల 25 జిల్లా కేంద్రం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయము వద్ద జరిపే నిరసన కార్యక్రమానికి సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు, పేద ప్రజలతో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలి రావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు గుంపు హరి, సిపిఎం నాయకులు వెంకటస్వామి, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.